ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

అక్షరం తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
ADVERSITING HERE

ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 6 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 230 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## సీఎం కేసీఆర్ 'ప్రగతిపథం' వాహనం తనిఖీ



# తుమ్మ ముళ్లు కావాల్నో పువ్వాడ పువ్వులు కావాల్నో తేల్చుకోండి

- అమ్మ పేరు.. బొమ్మ పేరు చెప్పి.. దళితులను ఓటుబ్యాంకులా వాడుకున్నరు
- ఖమ్మంలో ఐటీ టవర్‌ను కలలో ఊహించామా?
- బీఆర్ఎస్‌ది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్..
- కాంగ్రెస్ పాలకుల చేతగాని తనంవల్లే సింగరేణిలో కేంద్రానికి 49 శాతం వాటా: సీఎం కేసీఆర్





**ఖమ్మం, నవంబర్ 5 (అక్షరం న్యూస్)**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ జోరు కొనసాగుతున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా వివిధ జిల్లాల్లో ప్రచార సభలతో హోరెత్తిస్తున్నారు. ఆదివారం ఖమ్మం పట్టణంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా బాగా ఆలోచించి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లను కోరారు. దేశంలో ఇంకా ప్రజాస్వామ్య పరిణతి రాలేదని, ప్రజాస్వామ్య పరిణితి సాధించి దేశాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని సీఎం అన్నారు. దేశంలో ప్రజాస్వామ్య పరిణతి కోసం యువత కృషి చేయాలని సూచించారు.

సీఎం ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'నేకొక్కటే మనవి చేస్తున్నా. ఖమ్మం చాలా చైతన్యవంతమైన ప్రాంతం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయింది. అయినా దేశంలో ఇంకా ప్రజాస్వామ్య పరిణతి రాలేదు. ఎన్నికలు వస్తుంటయ్, పోతుంటయ్. ఎన్నికలు వచ్చినప్పుడు మూడు నాలుగు పార్టీల నుంచే కాకుండా స్వతంత్రులుగా కూడా కొందరు అభ్యర్థులు బరిలో దిగడం, ఈ అందరిలో ఒకరు మాత్రమే గెలువడం అనేది సర్వసాధారణంగా జరిగేదే. కానీ దేశంలో ప్రజ్యాసామ్య పరిణితి రావాలంటే యువత ముఖ్యంగా ముందుండాలి. ఓటు వేసేటప్పుడు విచక్షణతో ఆలోచించి ఓటేయాలి. అక్షర జ్ఞానం లేని వాళ్లకు యువత ఓటు విలువ తెలియజెప్పాలె. ప్రతి ఒక్కరూ ఓటు వేసేటప్పుడు బాగా ఆలోచించాలి. అభ్యర్థుల గుణగణాలను పరిశీలించాలి. ఆ అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీలను చూడాలి. ఏ పార్టీ అధికారంలో ఉంటే బాగుంటది..? ఆ పార్టీ గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది..? అనేది ఆలోచించాలి. ఇలా విచక్షణతో ఆలోచించి ఓటేయాలి. అప్పుడే భవిష్యత్‌లో మరింత మంచి జరుగుతది. ప్రజల చేతిలో ఉండే ఒకే ఒక్క వజ్రాయుధం ఓటు. మీరంతా చైతన్యవంతులు కాబట్టి బాగా ఆలోచించి ఓటేయాలి' అని సీఎం సూచించారు.

'ఖమ్మం జిల్లాకే చెందిన కవి రావెళ్ల వెంకట్రామారావు తెలంగాణ రాకముందు 70, 80 ఏళ్ల క్రితం 'నా తల్లి తెలంగాణరా.. వెలలేని నందనోద్యానమ్మురా' అని పాట రాశారు. ఇవాళ ఖమ్మం పట్టణం చూసి గర్వపడుతున్నా. ఒకప్పుడు మన గోర్లపాడు ఎట్లుండే..? ఎంత మురికి ఉండే..? ఎన్నేళ్లు మనం ఆ మురికి కంపు భరించినం..? మీరు ఆలోచించాలె.

మిగతా 2లో..

## టీమిండియా ఘన విజయం



12లో

## లోక్‌సభ ఎన్నికల తర్వాత జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ కీలకపాత్ర

### మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల తర్వాత జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీ కీలక పాత్ర పోషిస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. అప్పుడు ఎస్సీ వర్గీకరణ సాధించి తీరుతామని ఆయన చెప్పారు. ఆదివారం ఇందిరాపార్క్ వద్ద జరిగిన మాదిగల యుద్ధభేరి సభలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదిగలపై ప్రధాని మోదీకి చిత్తశుద్ధి లేదని మంత్రి విమర్శించారు.ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణకు వస్తున్న మోదీ ఎస్సీ వర్గీకరణపై సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ఏర్పాటయ్యాక అసెంబ్లీలో రెండు సార్లు తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని చెప్పారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లుగా ఎస్సీ వర్గీకరణపై తాత్సారం చేస్తోందని అన్నారు.మాదిగలపై ప్రధాని మోదీకి చిత్తశుద్ధి లేదని, ఎస్సీ వర్గీకరణపై సీఎం కేసీఆర్ ఎన్నోసార్లు అడిగినా మోదీ పట్టించుకోవడం లేదని మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. ఎస్సీల్లో అర్హులకు రూ.10 లక్షలిచ్చి సాయం చేయాలనే ఉద్దేశంతోనే దళితబంధు పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు.

## రేవంత్ రెడ్డి కంటే కేసీఆరే మంచోడు

### బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్



12లో

## షర్మిలా.. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పు

-పార్టీ శ్రేణులను అడక్కుండా కాంగ్రెస్‌కు మద్దతా? -మీ సొంత నిర్ణయంతో ఒక నేతఆత్మహత్యాయత్నం

-కాంగ్రెస్‌కు మద్దతిచ్చే ప్రసక్తే లేదు : వైఎస్సార్టీపీ నేతల స్పష్టీకరణ

ఖైరతాబాద్, నవంబర్ 5: పోటీలో ఉంటామని తమను నమ్మించి, ఏకపక్ష నిర్ణయంతో నట్టేట ముంచిన వైఎస్ షర్మిల తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలని వైఎస్సార్టీపీ నేతలు డిమాండ్ చేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యుడు, వనపర్తి ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రెడ్డి, షాద్‌నగర్ ఇన్‌చార్జి మహ్మద్



మిగతా 2లో..

## కర్ణాటకలో డిప్యూటీ కలెక్టర్ హత్య

### దూరంగా భర్తా కొడుకు జీవనం..!



12లో

## 14 మందితో అభ్యర్థుల జాబితా విడుదల చేసిన సీపీఎం..



12లో

# తుమ్మ ముళ్లు కావాల్నో పువ్వాడ పువ్వులు కావాల్నో తేల్చుకోండి

మన లకారం చెరువు ఒకప్పుడు ఎంత వికారంగా ఉండెనో ఇప్పుడు ఎంత సుందరంగా తయారైందో మీరు ఆలోచించాలి. పువ్వాడ అజయ్, నేను వాటి దుస్థితి చూసి రూ.100 కోట్ల నిధులతో అభివృద్ధి చేసినం. ఇవాళ ఖమ్మంలో వైకుంట ధామాలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ అద్భుతంగా ఉన్నయ్. ఒకప్పుడు మురికిల పెట్టి కూరగాయలు అమ్మాల్సి వచ్చేది. ముఖ్యమంత్రి అయినా ఆ కూరగాయలు తినాల్సిందే. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఒకప్పుడు ఖమ్మం అంటే ఇరుకు సందులు, మురికి కాలువలు, దర్గంధంతో కూడిన పట్టణంగా ఉండె. ట్రాఫిక్ కష్టాలు, యాక్సిడెంట్స్‌కు నిలయంగా ఉండె. ఇప్పుడు ఖమ్మం అంటే సిక్స్ లేన్ రోడ్స్. సందుల్లో కూడా వైట్ టాప్ సిమెంట్ రోడ్స్. దారి పొడవునా దగదగలాడే లైట్స్, పచ్చని చెట్లు దర్శనమిస్తున్నాయి. ఇవన్నీ ఏదో మంత్రమేస్తే జరగలే. మీ మంత్రి పువ్వాడ అజయ్ కష్టపడి పనిచేస్తే జరిగింది. పువ్వాడ ప్రజల మధ్య ఉండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాడు. 'వాడవాడలా పువ్వాడ' అని నేను పేపర్లలో చదివిన' సీఎం తెలిపారు.

'ఒకప్పుడు ఖమ్మం పట్టణంలో రోడ్ నెట్‌వర్క్ 400 కిలోమీటర్లు ఉండె. ఇప్పుడు దాన్ని 1,115 కిలోమీటర్లకు తీసుకుపోయినం. ఒకప్పుడు మోరీల పొడవు 205 కిలోమీటర్లు ఉండె. ఇప్పుడు దాన్ని 1,592 కిలోమీటర్లకు తీసుకుపోయింది పువ్వాడ కాదా అని నేను అడుగుతున్నా. గోర్లపాడు ఛానెల్, లకారం చెరువు చిటికేస్తే అభివృద్ధి కాలే. ఏడు సంవత్సరాలు కష్టపడి పనిచేస్తే అయినయ్. లకారం చెరువు నగరవాసులకు ఆనందాన్ని పంచే ప్రదేశంగా తయారైంది. ఒకప్పటి లకారానికి ఇప్పటి లకారానికి పోలికే లేదు. దంసులాపురం బ్రిడ్జి గురించి కావచ్చు, మునేరు పొంగితే వరదలు వచ్చే ప్రాంతాల గురించి కావచ్చు అజయ్ దాదాపు నాతోటి పంచాయితీనే పెట్టుకున్నడు. పట్టుబట్టి రూ.700 కోట్ల నిధులను మంజూరు చేయించుకుని అభివృద్ధి పనులు చేసిండు. పట్టణాన్ని ఇంకా అభివృద్ధి చేయాలని అజయ్ చూస్తున్నడు. నేను మిమ్మల్ని ఒక్కటే కోరుతున్నా. దయచేసి మంచి చెడు ఆలోచించి ఓటు వేస్తే మీకు ఇంకా మంచి జరుగుతది. పువ్వాడ అజయ్‌ని గెలిపిస్తే మిమ్మల్ని పువ్వుల్లో పెట్టి చూసుకుంటడు. కాదని తుమ్మలు, తుప్పలు తెచ్చుకుంటే మీకే తుమ్మ ముళ్లు గుచ్చుకుంటయ్. మరి తుమ్మ ముళ్లు కావాల్నో, పువ్వాడ పువ్వులు కావాల్నో మీరే తేల్చుకోండి' అని సీఎం వ్యాఖ్యానించారు.

అమ్మపేరు.. బొమ్మపేరు చెప్పి.. దళితులను ఓటుబ్యాంకులా వాడుకున్నరు : సీఎం కేసీఆర్

తరతరాల నుంచి అణచివేతకు, వివక్షకు గురైన జాతి దళిత జాతని.. స్వతంత్రం వచ్చిన కొత్తలోనే వారి కోసం స్పెషల్ ప్రోగ్రామ్ తీసుకువచ్చి ఉంటే ఇవాళ ఈ దుస్థితి ఉండేది కాదని సీఎం కేసీఆర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఈ రోజు బీఆర్ఎస్ నడకేందో రైతులు, పేదలు గురించి ఏ విధంగా పని చేస్తున్నదో అందరికీ తెలుసు. రైతుల కోసం తీసుకువచ్చి రైతుబంధు, దళితుల కోసం పెట్టిన దళితబంధు పథకాల గురించి మన చెవులతో ఎప్పుడూ వినలేదు. దళితజాతి యుగయుగాలు, తరతరాల నుంచి అణచివేతకు గురైన, వివక్షకు గురైన జాతి.

స్వతంత్రం వచ్చిన కొత్తలోనే స్పెషల్ ప్రోగ్రామ్ తీసుకువచ్చి ఉంటే ఇవాళ ఈ దుస్థితి వచ్చేది కాదు. ఇప్పటికీ దళితజాతి బాగుపడేది. అది జరుగలేదు. దళితులను ఎంత సేపూ అమ్మపేరు, బొమ్మపేరు చొప్పి ఓటు బ్యాంకులా వాడుకున్నారు తప్ప ప్రగతి కోసం బాటలు వేయలేదు. దఫదఫాల వారిగా సముద్ధరణ జరగాలని దళితబంధు స్కీమ్‌ను తీసుకువచ్చాం. ఈ పథకాన్ని పుట్టించిందే సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ గవర్నమెంట్. ప్రతి కుటుంబానికి సహాయం అందే వరకు ఆ కార్యక్రమం కొనసాగుతుందని దళితజాతి, బిడ్డలకు మనవి చేస్తున్నా'నన్నారు.

భయంకరమైన దోపిడీ ఉండేది..

'గతంలో ఆడబిడ్డలు డెలివరీ కావాలంటే ప్రైవేటు హాస్పిటల్స్‌లో భయంకరమైన దోపిడీ ఉండేది. అమ్మ ఒడి వాహనాలు, కేసీఆర్ కిట్ పెట్టిన తర్వాత బ్రహ్మాండంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరుగుతున్నయ్. క్షేమం ఉన్నది. దోపిడీ తగ్గింది. విద్యా వ్యవస్థ పరిశీలిస్తను గురుకుల పాఠశాలలను పెట్టుకున్నాం. ఇవన్నీ కళ్ల ముందే ఉన్నాయ్. మీ గ్రామాల పిల్లలు చదువుతున్నారు. అన్నివర్గాల కోసం తీసుకువచ్చాం. గిరిజనులు, దళితులు, బీసీల కోసం, ముస్లిం మైనారిటీల కోసం రెసిడెన్షియల్ కాలేజీలు 1015 పెట్టుకున్నాం. పిల్లలు నీట్‌లో సీట్లు సంపాదిస్తున్నారు.

చాలామంది పిల్లలకు జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో ఇంజినీరింగ్, డాక్టర్ సీట్లు వస్తున్నయ్. ఇలా అనేక రకాలుగా విద్య, వైద్యం, రవాణారంగం, మంచినీటి రంగంలో, విద్యుత్‌రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించాం. గతంలో జరిగిన అభివృద్ధి.. ఇప్పుడు జరిగిన బేరీజు చేయాలి. ఏ టైమ్‌లో ఏ ప్రభుత్వం దృష్టి ఎటు ఉన్నది. రైతుల గురించి ఏం జరుగుతుంది. సంక్షేమం ఏ విధంగా ఉంది. మౌలిక వసతులు ఎలా ఉన్నయ్.. ఆలోచించి ఓటు వేయాలి. మంచి పద్ధతిలో, బాటలో ముందుకెళ్తున్న తెలంగాణను మరింత ముందుకు తీసుకుపోవాలి' అని పిలుపునిచ్చారు.

ఖమ్మంలో ఐటీ టవర్‌ను కలలో ఊహించామా? : సీఎం కేసీఆర్

ఖమ్మం నగరంలో ఐటీ టవర్ వస్తుందని కలోనైనా ఊహించామా? అని సీఎం కేసీఆర్ అన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మరోసారి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'పువ్వాడ అజయ్‌కుమార్‌కు మెడికల్ ఉన్నది. అయినా కూడా నాతో కొట్లాడి పట్టుపట్టి ఖమ్మానికి కూడా ప్రభుత్వ మెడికల్ కాలేజీ పెట్టించిన ఘనత ఆయనకే చెందుతుంది. రవాణాశాఖ మంత్రిగా ఉన్నందుకు అడ్వాంటేజ్ తీసుకున్నడు. హైటెక్ట్ బస్టాండు కట్టిండు. రూ.40కోట్లతో ఆర్టీసీ కల్యాణమండపం కట్టించిండు. ఇవన్నీ పనులు క్రమపద్ధతి ప్రకారం.. కమిట్‌మెంట్‌తో పని చేస్తే ఇలా తయారవుతుంది. బయటకు కూడా ఇలాగే ఖమ్మం పట్టణంలాగే కనీస వసతులు తీసుకువచ్చేందుకు విశ్వ ప్రయత్నాలు జరుగుతున్నయ్' అన్నారు.

ఇన్వర్టర్ లేదు.. జనరేటర్ లేదు..

'మంచినీళ్ల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. పక్కనే పాలేరు రిజర్వాయర్ ఉన్నా వారినికి ఒకసారి నీళ్లు వచ్చేది. బిందెలతో యుద్ధాలు జరిగేవి. ఇవాళ 75వేల ట్యాప్ కన్షెన్లు ఖమ్మం ఉన్నయ్. ఒక్క రూపాయికే పేదలకు కనెక్షన్ ఇచ్చేలా పాలసీ తీసుకువచ్చాం. గతంలో కరెంటు ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో ఆలోచన చేయాలి. గతంలో ప్రతి ఇంట్లో ఇన్వర్టర్, కన్వర్టర్, స్టెబిలైజర్, కలిగిన వారైతే జనరేటర్ ఉండేవి. ఇవాళ ఇన్వర్టర్ లేదు.. కన్వర్టర్ లేదు.. లో వోల్టేజీ లేదు.. కాలిపోయే పరిస్థితి లేదు. ఇక్కడ మంచి ఎమ్మెల్యే, ఎంపీలు ఉన్నారు. రూ.300కోట్లతో రఘునాథపాలెం మండలాన్ని అద్భుతంగా చేశారు. రఘునాథపాలెంలో వెతుకుదామంటే ఇవాళ మట్టిరోడ్డు లేదు. ఒకప్పుడు మట్టికొట్టుకుపోయిన రోడ్లే ఉండేవి. ప్రతి గ్రామానికి బీటీరోడ్డు వేయించి.. కొత్త 20 గ్రామ పంచాయతీలు చేయించి అద్భుతంగా రూరల్ మండలాన్ని తీర్చిదిద్దారు అజయ్‌కుమార్. ప్రభుత్వానికి ఉన్న విజన్.. అజయ్ మిషన్ తోడైతెనే అభివృద్ధి జరిగింది' సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

బీఆర్ఎస్‌ది ఎంప్లాయిస్ ఫ్రెండ్లీ గవర్నమెంట్.. : సీఎం కేసీఆర్

బీఆర్ఎస్‌ది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్ అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ఉద్యోగ సోదరులకు మనవి చేస్తున్నా. మీరందరూ గత ప్రభుత్వాలను చూశారు. పదేళ్లలో ఏ ఒక్క రోజు కూడా ప్రభుత్వ ఉద్యోగులు నల్లబ్యాడ్జీల ప్రదర్శన చేయలేదు. ఎంప్లాయ్ ఫ్రెండ్లీ గవర్నమెంట్‌గా ఎలా వెళ్తున్నామో తెలుసు. చిన్న ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఔటర్ సోర్సింగ్ ఉద్యోగుల కడుపులు నింపాలని.. భారత్‌లోనే తొలిసారిగా పీఆర్సీ ఇస్తే.. దాంతో సమానంగా జీతాలు పెంచింది చూశారు. సింగరేణి ఏ విధంగా ముందుకు తీసుకొని పోతున్నమో చూస్తున్నది. ఓటు అనేది తమాషాగా, అలవోకగా వేయకుండా.. వేయకుండా ఈ విషయాలను ఆలోచించి.. చర్చించి ఓటు వేస్తే బ్రహ్మాండంగా అభివృద్ధి జరుగుతుంది' జరుగుతుందన్నారు.

బీఆర్ఎస్ పుట్టిందే ప్రజల కోసం..

'బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం. ఆ నాడు నేను బయలుదేరిన నాడు ఎవరికీ నమ్మకం లేదు. కేసీఆర్ బక్కగున్నడు.. ఎవరో బొండిగి పిసికి చంపేస్తరు.. ఎక్కడి తెలంగాణ ? యాడ వస్తదని మాట్లాడిండ్రు. నేను ఒక్కడినే అయినా.. నాతో పిడికెడు మందే ఉన్నా.. పక్షి తిరిగినట్టు తెలంగాణ మొత్తం తిరిగి.. సమాజాన్ని జాగృతం చేసి.. ఉప్పెలా తయారు చేస్తే అద్భుతంగా మనం రాష్ట్రం సాధించుకున్నాం. కొత్తగూడెం పట్టణానికి కనీసం రెండు దజన్ల సార్లు వచ్చాం. ఆ నాడు సభలు కూడా పెట్టం. నాతో కలిసి చాలా మంది మిత్రులు పని చేసినవారున్నారు. ఆ ఉప్పెనను చూసి దేశ రాజకీయ వ్యవస్థ ఖచ్చితంగా తెలంగాణ ఇవ్వాల్సిందే.. ఇది న్యాయమైన విషయమని 34 పార్టీలు మద్దతు తెలిపితే రాష్ట్రం తెచ్చుకోగలిగినాం. తెచ్చిన తెలంగాణను కొత్త సంసారాన్ని ఎలా వెళ్లదీస్తామో అలా.. నడుపుతున్నాం' అన్నారు.

ఉద్యోగులకు సంక్షేమం..

'ఉద్యోగులకు సంక్షేమం చేస్తున్నాం. చిన్న ఉద్యోగులను ఆదుకుంటున్నాం. కాంటాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నాం. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని.. అన్నివర్గాల ప్రజలు ఏకతాటిపై ముందుకు సాగుదాం. సీతారామ ప్రాజెక్టు పూర్తయితే.. పాత ఖమ్మం జిల్లా బంగారు తునకలా తయారైతది. కరువు అనేది మనకు రానే రాదు. కొత్తగూడెం జిల్లా గిరిజనులు ఉండే జిల్లా. ఈ జిల్లా అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుంది. వనమా వెంకటేశ్వర్‌రావు పెద్ద మనిషి. గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్ నుంచి మంత్రి వరకు రాజకీయాల్లో ఎదిగారు. కోరి కోరి ఆయనను తెచ్చుకున్నాం. వనమా వెంకటేశ్వర్‌రావుకు ఓటు వేయాలి.

మంచి వ్యక్తి, కొత్తగూడెం నియోజకవర్గానికి ఎంతో చేయాలని తపన పడుతుంటారు. నా దగ్గరకు ఎన్నో సార్లు ఆయన వచ్చారు. ఏ సమయంలోనూ వ్యక్తిగత పనులు అడుగలేదు. నియోజకవర్గ పనులు అడిగారు తప్ప వ్యక్తిగతమైన పనులు అడుగలేదు. అలాంటి మంచి వ్యక్తిని కొనసాగితే కొత్తగూడెం చాలా బాగుపడుతుంది. నేను ఎన్నికల తర్వాత ఐదారు సార్లు కొత్తగూడెం వస్తాను. సమీక్ష చేద్దాం.. ఏ పద్ధతుల్లో తీసుకుపోవాలో అలా ముందుకుపోదాం. అందరూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్‌కు ఓటేసి.. నవంబర్ 30 వరకు ఇదే ఉత్సాహం కొనసాగించే వనమా వెంకటేశ్వరరావు భారీ మెజారిటీతో గెలిపించాలి' అని పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ పాలకుల చేతగాని తనంవల్లే సింగరేణిలో కేంద్రానికి 49 శాతం వాటా: సీఎం కేసీఆర్

కొత్తగూడెం: సీఎం కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తనదైన స్పీడుతో దూసుకెళ్తున్నారు. ఇవాళ భద్రాద్రి కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ.. 'భద్రాద్రి సీతారామ చంద్రస్వామి కొలువుదీరిన ఈ పావన భూమికి నేను శిరసు వంచి నమస్కరిస్తున్నా. ఆ స్వామి పేరునే ఈ జిల్లాకు పెట్టుకున్నాం. నేనో నాలుగు విషయాలు చెప్పదల్చుకున్నా. శ్రద్ధగా వినండి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయ్యింది. అయినా దేశంలో రావాల్సినంత రాజకీయ పరిణతి రాలేదు. ఎన్నికలొస్తే అబద్ధాలు చెప్పడం, బూతులు తిట్టుకోవడం, మోసపూరిత వాగ్దానాలు. ఇదీ మన దేశంలో జరుగుతున్న తంతు' అన్నారు.

'ఈ దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియ ఉంది. ప్రజల చేతిలో ఉన్న ఒకే ఒక్క వజ్రాయుధం లాంటి ఆయుధం ఓటు. ఆ ఓటు ఆగమాగం వేస్తే మన తలరాత కింద మీదైతది. ప్రజలు కోరుకున్న వాళ్లు గెలిచినప్పుడే అది ప్రజల గెలుపు అయితది. కాబట్టి బాగా ఆలోచించి ఓటేయాలి. మూడు పార్టీల నుంచి ముగ్గురు అభ్యర్థులు పోటీల ఉంటరు. ఆ ముగ్గురిలో ఎవరు మంచి వ్యక్తో చూడాలి. పార్టీల వైఖరి, ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులను బేరీజు వేసుకోవాలి. ప్రతి ఒక్కరూ అలా ఆలోచించి ఓటేస్తేనే రాష్ట్రానికి మంచి జరుగుతది' అని సీఎం సూచించారు.

'సింగరేణి కథ మీకు తెలియాలి. 134 సంవత్సరాల చరిత్ర ఉన్నది మన సింగరేణికి. తెలంగాణ కొంగు బంగారం మన సింగరేణి గనులు. ఈ సింగరేణి వందకు వందశాతం మనకే ఉండే. ఇది తెలంగాణ ఆస్తి. తెలంగాణ సొత్తు. చేతగాని దద్దమ్మ కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తెచ్చి.. 30–40 ఏళ్లు అప్పులు తిరిగి చెల్లించలేదు. యువకులు సింగరేణి చరిత్ర తెలుసుకోవాలి. వందశాతం తెలంగాణ ఆస్తిగా ఉన్న సింగరేణిలోంచి సమైక్య రాష్ట్రంలో చేతగాని కాంగ్రెస్ పాలకులు అప్పులు తిరిగి చెల్లించకపోవడంవల్ల కేంద్రానికి 49 శాతం వాటా వెళ్లింది. లేకపోతే వందకు వందశాతం మన గనులు, మన ఆస్తి. ఎప్పుడో నిజాం రాజు కాలంలో ప్రారంభమైన గనిలో 49 శాతం వాటా కేంద్రానికి వదులుకోవాల్సి వచ్చింది' అని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు.

'తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంటనే సింగరేణి నడకను మార్చినం. మొదటి అడుగులోనే 3 శాతం తెలంగాణ స్టేట్ ఇంక్రిమెంట్ ఇచ్చినం. కంపెనీ టర్నోవర్ కాంగ్రెస్ రాజ్యంలో రూ.11 వేల కోట్లు ఉండేది. దాన్ని ఈ రోజు రూ.33 వేల కోట్లకు తీసుకుపోయినం. సింగరేణి లాభాలు రూ.419 కోట్లు ఉండేది. దాన్ని రూ.2,184 కోట్లకు తీసుకుపోయినం. గతంలో కార్మికులకు పంచే లాభం ఏటా 60, 70 కోట్లు ఉండేది. కానీ ఈ దసరాకు మనం పంచిన లాభం రూ.700 కోట్లు. నూతన నియామకాల వల్ల సింగరేణి యువ కార్మికులతో కళకళలాడుతున్నది' అని సీఎం చెప్పారు.

తెలంగాణ రాకముందు 6400 ఉద్యోగాలు వస్తే, తెలంగాణ వచ్చిన తర్వాత తొమ్మిదిన్నర ఏళ్లలో 19,463 మంది ఉద్యోగాలిచ్చినం. డిపెండెంట్ ఉద్యోగాలు ఊడగొట్టిందే కాంగ్రెస్ యూనియన్. బీఆర్ఎస్ గవర్నమెంట్ వచ్చినంకనే డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించాం. దాని ద్వారా 15,256 మందికి డిపెండెంట్ ఉద్యోగాలిచ్చాం. గతంలో కార్మికులు చనిపోతే ఒక లక్ష రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకునేవాళ్లు . ఇప్పుడు రూ.10 లక్షలు ఇస్తున్నం. డిపెండెంట్ ఉద్యోగం తీసుకోకపోతే రూ.25 లక్షలు ఇస్తున్నం. కార్మికులు తీసుకునే ఇంటి రుణానికి వడ్డీ మొత్తం సింగరేణి చెల్లిస్తున్నది. రూ.10 లక్షలు వడ్డీలేని రుణాలు ఇస్తున్నది. సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న 22 వేల మందికి జీవో 76 ద్వారా ఇళ్ల పట్టాలు అందజేయడం జరిగింది' అని ముఖ్యమంత్రి తెలిపారు.

## కర్ణాటకలో డిప్యూటీ కలెక్టర్ హత్య

కర్ణాటకలోని మైనింగ్ అండ్ జియాలజీ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పని చేస్తున్న ప్రతిమ (45) శనివారం రాత్రి బెంగళూరులోని తన నివాసంలో హత్యకు గురయ్యారు. శనివారం విధులు పూర్తయిన తర్వాత ఆమెను ఇంటి వద్ద దిగబెట్టానని ప్రతిమ కారు డ్రైవర్ తెలిపారు. ఎనిమిదేండ్లుగా సుబ్రమణ్యపొరాలోనే నివసిస్తున్నారు. ఆమె శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో హత్యకు గురై ఉంటారని భావిస్తున్నారు. ఆమె భర్త, కొడుకు.. శివమొగ్గ జిల్లాలోని థీర్థహల్లీలో ఉంటున్నారు. ఆమెను ఎవరో కత్తితో పొడిచి చంపినట్లు తెలుస్తున్నది.

ప్రతిమ సోదరుడు ఆదివారం ఉదయం ఆమె నివాసానికి రాగా, ఆమె హత్యకు గురైనట్లు గుర్తించారు. రాత్రి ఫోన్ చేసినా ఆమె స్పందించకపోవడంతో వెంటనే పోలీసులను సంప్రదించారు. మామూలుగా శనివారం రాత్రి ఎనిమిది గంటలకు ప్రతిమ ఇంటికి చేరుకున్నారు. కానీ ఆమె అన్న శనివారం రాత్రి, ఆదివారం ఉదయం ఫోన్ చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో తమకు ఆయన సమాచారం ఇచ్చారని బెంగళూరు సౌత్ డివిజన్ డీసీపీ రాహుల్ కుమార్ సహాపుర్వాద్ తెలిపారు. ఘటనా స్థలం వద్ద ఫోరెన్సిక్, టెక్నికల్ టీమ్స్ ఆధారాలు సేకరించాయని, ఈ కేసు దర్యాప్తు కోసం మూడు టీమ్స్ ఏర్పాటు చేశామని చెప్పారు.

## షర్మిలా.. తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పు

ఇబ్రహీంలు మాట్లాడుతూ.. షర్మిల వైఎస్సార్టీపీని ప్రారంభించినప్పటి నుంచి పార్టీ అభివృద్ధి కోసం ఎంతో ఖర్చుచేశామని చెప్పారు. కానీ, షర్మిల తన నియంతృత్వ నిర్ణయంతో లక్షలాది మంది ఆశలపై నీళ్లు చల్లారని మండిపడ్డారు.

కాంగ్రెస్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకొని పుట్టిముంచిందని ఆరోపించారు. షర్మిలకు తెలంగాణ మీద ఎలాంటి అభిమానం లేదని, బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ సంపాదనే ధ్యేయంగా పనిచేశారని విరుచుకుపడ్డారు. షర్మిల నిర్ణయంతో తూప్రాన్‌కు చెందిన ఓ నాయకుడు ఆత్మహత్యకు యత్నించాడని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలోని ఏ ఒక్క వైఎస్సార్టీపీ కార్యకర్త కూడా ఆ పార్టీకి మద్దతు ఇవ్వరని స్పష్టంచేశారు. త్వరలోనే తమ కార్యాచరణ ప్రకటిస్తామని, అవసరమైతే కోర్టుకు వెళ్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ నేతలు అయూబ్ ఖాన్, యర్రవరపు రమణ, వెంకటేశ్వర్‌రెడ్డి, సంజీవరావు, రామలింగారెడ్డి, వెంకట్‌రెడ్డి, క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు డేవిడ్, శాంతరాజ్, బానోత్ రాజ్‌కుమార్, నర్సింహారెడ్డి, లక్ష్మయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.



## 14 మందితో అభ్యర్థుల జాబితా విడుదల చేసిన సీపీఎం..



జానా చెప్పినా వినని తమ్మినేని

హైదరాబాద్: కాంగ్రెస్‌కు కటిఫ్ చెప్పిన సీపీఎం ఒంటరిగా ఎన్నికల బరిలోకి దిగుతున్నది. ఇందులో భాగంగా 14 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ప్రకటించింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఆయన ఖమ్మం జిల్లాలోని పాలేరు నుంచి పోటీచేస్తున్నారు.బీజేపీ గెలిచే చోట ఓడించగలిగే అభ్యర్థులకే ఓటెయ్యాలని తమ్మినేని సూచించారు. సీపీఎంకు అసెంబ్లీకి వెళ్లే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీపీఐ పోటీ చేసే స్థానాల్లో తాము మద్దతిస్తామని, అక్కడ తాము పోటీ చేయడం లేదన్నారు. కోదాడ, హుజూర్‌నగర్‌సహా మరో స్థానానికి అభ్యర్థులను ఆదివారం సాయంత్రం ప్రకటిస్తామని చెప్పారు. పొత్తుపై కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు.

అంతకుముందు కాంగ్రెస్ పార్టీ సీయర్ నేత జానారెడ్డి.. తమ్మినేనితో ఫోన్‌లో మాట్లాడారు. అభ్యర్థుల జాబితా విడుదలను వాయిదా వేయాలని కోరారు. అయితే అది కుదరని జానారెడ్డికి స్పష్టం చేశారు.

ఆ 14 మంది వీరే..

పాలేరు– తమ్మినేని వీరభద్రంవైరా– భూక్య వీరభద్రంసత్తుపల్లి– భారతిఖమ్మం– ఎర్ర శ్రీకాంత్ మధిర– పాలడుగు భాస్కర్ భద్రాచలం– కారం పుల్లయ్యఅశ్వరావుపేట– పిట్టల అర్జున్‌మిర్యాలగూడ– జూలకంటి రంగారెడ్డినకిరేకల్– చిన వెంకులుభువనగిరి– నర్సింహాజనగామ– మోకు కనకారెడ్డిఇబ్రహీపట్నం– పగడాల యాదయ్యపఠాన్‌చెరూ– మల్లికార్జున్‌ముషీరాబాద్– దశరథ

## సీఎం కేసీఆర్ 'ప్రగతిపథం' వాహనం తనిఖీ

భద్రాద్రి కొత్తగూడెం : బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కాన్వాయ్‌ని పోలీసులు ఆదివారం తనిఖీ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తగూడెం చేరుకున్న సీఎం కేసీఆర్ ప్రయాణించే ప్రగతిపథం వాహనాన్ని విధి నిర్వహణలో భాగంగాఎన్నికల కమిషన్ అధికారులు తనిఖీ చేసారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు సీఎం కేసీఆర్ పూర్తిగా సహకరించారు. తనిఖీకి సహకరించిన సీఎం కేసీఆర్‌కు పోలీసులు ధన్యవాదాలు తెలిపారు.

## టీమిండియా ఘన విజయం

సఫారీలూ పోటీనియ్యలే.. వన్డే వరల్డ్ కప్‌లో భారత జైత్రయాత్ర అప్రతీహాతంగా సాగుతోంది. వరుసగా ఎనిమిదో విజయాన్ని నమోదుచేస్తూ టీమిండియా రికార్డులను బ్రేక్ చేసింది. ఈ మెగాటోర్నీలో పరుగుల వరద పారిస్తున్న సఫారీల ఆటలు భారత్ ముందు సాగలేదు. ఈ టోర్నీలో 400 పరుగులను అవలీలగా కొడుతున్న సౌతాఫ్రికా.. భారత్ నిర్దేశించిన 327 పరుగుల ఛేదనలో ముక్కీమూలుగుతూ కనీసం మూడంకెల స్కోరు కూడా చేయకుండా 83 పరుగులకే చేతులెత్తేసింది. ఫలితంగా భారత్.. 243 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. టీమిండియా స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజా ఐదు వికెట్లతో సఫారీల పతనాన్ని శాసించగా షమీ, కుల్దీప్ యాదవ్‌లు తలా రెండు వికెట్లు పడగొట్టారు.

క్వింటన్ డికాక్, బవుమా, వాండెర్ డసెన్, ఎయిడెన్ మార్క్‌రమ్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు ఆఖర్లో మార్కో జాన్సెన్ వంటి పటిష్ట బ్యాటింగ్ లైనప్ కలిగిన సౌతాఫ్రికా.. భారత్ కు ఏ దశలో కూడా పోటీనివ్వలేదు. 327 పరుగుల ఛేదనలో రెండో ఓవర్లోనే తొలి వికెట్ కోల్పోయిన దక్షిణాఫ్రికా ఆ తర్వాత కోలుకోలేదు. డికాక్‌ను సిరాజ్ బౌల్డ్ చేయగా ఆ తర్వాత బాధ్యతను రవీంద్ర జడేజా తీసుకున్నాడు. వికెట్ స్లో గా స్పందించడాన్ని గమనించిన కెప్టెన్ రోహిత్.. జడ్డూను 9వ ఓవర్లోనే బరిలోకి దించాడు. తాను వేసిన మూడో బంతికే జడ్డూ.. బవుమాను బౌల్డ్ చేసి సఫారీలకు గట్టి హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత షమీ.. మార్క్‌రమ్ (9) ను ఔట్ చేయగా అత్యంత ప్రమాదకర క్లాసెన్‌ను జడ్డూ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు.

13 ఓవర్లలో 40 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన దశలో సౌతాఫ్రికాను షమీ కోలుకోనీయలేదు. 14వ ఓవర్లో తొలి బంతికే వాండెర్ డసెన్ (13)ను కూడా ఎల్బీగా వెనక్కి పంపాడు. ఇక ఆ తర్వాత జడ్డూ మరింత రెచ్చిపోయాడు. 17వ ఓవర్లో అతడు.. మిల్లర్ (11) ను కూడా బౌల్డ్ చేశాడు. 19వ ఓవర్లో నాలుగో బంతికి కేశవ్ మహారాజ్ (7) సైతం క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 30 బంతులాడి 14 పరుగులు చేసి కొంతసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్న జాన్సెన్‌ను కుల్దీప్ ఔట్ చేశాడు. ఆ తర్వాత ఓవర్లోనే జడ్డూ.. రబాడా ఇచ్చిన స్ట్రెయిట్ క్యాచ్‌ను ఒడిసిపట్టుకుని తన ఖాతాలో ఐదో వికెట్‌ను వేసుకున్నాడు. ఇక మరుసటి ఓవర్లో తొలి బంతికే కుల్దీప్.. ఎంగిడిని బౌల్డ్ చేసి సఫారీల ఇన్నింగ్స్‌కు తెరదించాడు.

## రేవంత్ రెడ్డి కంటే కేసీఆరే మంచోడు

జగిత్యాల: రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల కోలాహలం కొనసాగుతున్నది. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతలు ప్రచారంలో బిజీగా ఉన్నారు. అయితే, ఈ ఎన్నికల్లో బీజేపీ బరిలో ఉన్నప్పటికీ ప్రధానంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే పోటీ నెలకొని ఉన్నది. ఇటీవల వెల్లడైన వివిధ సర్వే రిపోర్టులు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అన్ని సర్వేలు బీఆర్ఎస్ పార్టీదే గెలుపని, బీజేపీ సింగిల్ డిజిట్‌కే పరిమితమని వెల్లడిస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ కాబోతున్నదని తెలుపుతున్నాయి.ఈ నేపథ్యంలో బీజేపీ తరఫున కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బరిలో దిగిన ఎంపీ అర్వింద్ అసక్తికర వ్యాఖ్యలు చేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కంటే సీఎం కేసీఆరే మంచోడని వ్యాఖ్యానించారు. ఎప్పుడూ వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచే అర్వింద్.. రేవంత్ రెడ్డి కంటే సీఎం కేసీఆర్ మంచోడని అనడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం బీజేపీ ఎలాగూ గట్టి పోటీని ఇచ్చే పరిస్థితిలో లేదు కాబట్టి.. ఎంపీ అర్వింద్ తాజాగా అలాంటి వ్యాఖ్య చేసి ఉంటాడనేది వినికిడి.

## కారు జోరు పెంచిన పూనెం బ్రదర్స్





**భద్రాద్రి కొత్తగూడెం చర్ల/ దుమ్ముగూడెం అక్షరం న్యూస్ నవంబర్ 5**
– దుమ్ముగూడెం మండలంలోని పైడిగూడెం పైడాకులమడుగు సుగుణపురం చింతగుప్ప ఢీకొత్తూరు ఎర్ర బోరు అడవిరామవరం కమలాపురం కొత్త జిన్నేలగూడెం చిన్న కమలాపురం ధర్మారం మరియు మారుమూల గిరిజన గ్రామాల్లోని వివిధ గుంపులలో గుడేలలో విస్తృతంగా పర్యటిస్తూ కారు జోరును పెంచుతున్నారు పూనెం బ్రదర్స్. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్ల వెంకట్రావ్ కు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్నారు. స్థానికుడు అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉండే వైద్యుడు సమస్యలను పరిష్కరించగల సమర్థుడు అయినా డాక్టర్ తెల్లం వెంకట్రావ్ కు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలంటూ పూనెం బ్రదర్స్ వీరభద్రం దొర కృష్ణ దొర గిరిజన గ్రామాలలో తిరుగుతూ కారు జోరును పెంచుతూ విస్తృతంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.

## రాష్ట్రంలోని 31 ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు ఇన్చార్జిగా రుద్ర సంతోష్

### నియామక ఉత్తర్వులు జారీచేసిన ఏఐసీసీ



**కరీంనగర్ జిల్లా బ్యూరో,05 నవంబర్ (అక్షరం న్యూస్)**
జిల్లాకు చెందిన రుద్ర సంతోష్ కుమార్ ని, ఎల్ డి ఎం మిషన్ లో భాగంగా తెలంగాణలోని 31 ఎస్ సి, ఎస్టి అసెంబ్లీలకు ఇంఛార్జిగా నియమించినట్లు ఏఐసిసి ప్రకటించింది. కరీంనగర్ జిల్లాలోని గంగాధర మండలం అచంపల్లి గ్రామానికి చెందిన రుద్ర సంతోష్ కుమార్ గారు గత ఆరు నెలలుగా ఎల్ డి ఎం మిషన్ పై విస్తృతంగా పనిచేస్తూ బూత్ స్థాయిలో పార్టీని బలో పేతం చేసేలా పర్యవేక్షణ బాధ్యతలు తీసుకోవడం జరిగింది. గతంలో ఏఐసిసి అధ్యక్షులు శ్రీ మల్లిఖార్జున ఖర్గే గారు ఆవిష్కరించిన ఎల్ డి ఎం ఆప్ ని కూడా డెవలప్ చేసి, 31 అసెంబ్లీలలో పార్టీ పురోగతిని సాధించ డానికి చేసిన కృషిని గుర్తించి అధిష్టానం రుద్ర సంతోష్ కు ఈ బాధ్యతలు అప్పగించింది, రుద్ర సంతోష్ తెలంగాణ ఎన్నికలలో 31 ఎస్ సి, ఎస్టీ అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని దళితులను చైతన్యపరిచి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా వ్యూహాత్మక విధానాలను రూపకల్పన చేస్తూ ఆయా నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచేలా పనిచేస్తారని ఏఐసిసి ఎస్సి సెల్ చైర్మన్ రాజేష్ లిలోతియా తెలిపారు. అలాగే తనకు ఈ బాధ్యతను అప్పగించిన ఏఐసిసి పెద్దలు కె. రాజు కు రాజేష్ లీలోథియా కు రుద్ర సంతోష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాగా రుద్ర సంతోష్ నియామకం పట్ల చొప్పదండి నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేద రిక్షా కార్మికుని కుటుంబానికినిత్యావసర సరుకులు, నగదు పంపిణీ


### – శ్రీసీతారామ సేవా సమితి. అండ



**జ్యోతి నగర్ నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టీపీసీ ఆటో నగర్ కు చెందిన గద్దల రమేష్ అనే నిరుపేద రిక్షా కార్మికుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. చేతిలో చిల్లిగవ్వ కూడా లేని ఈ కుటుంబం ఆదివారం దశదిన కర్మ చేయడానికి ఇబ్బందుల్లో ఉండగా, విషయం తెలిసిన శ్రీసీతారామ సేవా సమితి గ్రూప్ సభ్యులు మానవత్వంతో స్పందించారు. గ్రూప్ సభ్యుల సహకారంతో రూ. మూడు వేల విలువైన నిత్యావసర సరుకులతోపాటు ఖర్చులకు రూ.రెండు వేలు నగదు ఇచ్చారు. ఇందులో గ్రూప్ సభ్యుడు కార్తీక్ రూ.1,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు, తండ్రి ఉన్నారు. దాతలు ఈ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు గోలివాడ చంద్రకళ, మందల రమాదేవి, బిల్లా శ్రీదేవి, మేడి సుభద్ర, మేడగోని స్వప్న, దొమ్మేటీ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మా గోడు వినండి నాయకులారా

### ఆదివాసి గ్రామాలలో వెలసిన బ్యానర్లు




**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 5**
మండలంలోని వలస గిరిజన గ్రామాలలో గోండి యువసేన ఆధ్వర్యంలో మా గోడు వినండి నాయకులారా అంటూ బ్యానర్లు వెలిశాయి. ఓట్ల కోసం మా గ్రామాలకు వచ్చే నాయకులారా ముందుగా మా నాలుగు సమస్యలైన మూల ఆదివాసులమైన మాకు అర్ధాంతరంగా ఆపివేసిన ఆయన ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలి. తరతరాలుగా తెలంగాణలో జీవిస్తున్న తమను పరాయి గా చూడడం న్యాయమా గుత్తి కోయగా పిలవబడే గోండి తెగలమైన మాకు కోయలుగా గుర్తింపు ఇచ్చి గెజిట్ చేయాలి. రాజ్యాంగ హక్కులు పొందిన మా యొక్క గ్రామాలను రెవిన్యూ గ్రామాలుగా మార్చాలి. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి. ఓట్ల కోసం మా గ్రామాలకు వచ్చే రాజకీయ నాయకులు మా ఈ సమస్యలను పరిష్కరించేటట్లయితేనే మా గ్రామాలకు రావాలంటూ బ్యానర్లు వెలిసాయి. ఎన్నడూ లేని విధంగా గిరిజనులు ఈ విధంగా బ్యానర్లు కట్టడం రాజకీయ నాయకులకు ప్రజలకు ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి.

# నాగర్ కర్నూల్ లో మారుతున్న రాజకీయ సమీకరణలు ఇద్దరు జనార్ధన్‌నులు ఒక్కటయ్యారు

### ఈసారి నాగర్ కర్నూల్ లో ఏ జెండా ఎగురుతుందో.

నాగర్ కర్నూల్ నవంబర్ 5( అక్షరం న్యూస్)







జిల్లా కేంద్రమైన నాగర్ కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి నాగర్ కర్నూల్ లో 6 సార్లు గెలిచి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో వివిధ శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన నాగం జనార్దన్ రెడ్డి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు నుంచి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ విజయం కోసం పట్టుదల తో ముందుకు సాగుతున్న మర్రి జనార్ధన్ రెడ్డి లు ఏకమై బిఆర్ఎస్ విజయం కోసం కృషి చేస్తున్నారు.ఈసారి నాగర్ కర్నూల్ లో ఏ పార్టీ జెండా ఎగురు తుందోనని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. 2014. 2018 ఎన్నికలలో విజయం సాధించిన మర్రి జనార్దన్ రెడ్డి ముచ్చటగా మూడోసారి విజయకేతనం ఎగర వేస్తారా. లేదంటే గత ఆరు సార్లుగా ఓటమి మూటగట్టుకున్న కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి . ఈసారి తాను బరిలో నిలవకుండా తనయుడు కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి బరిలో నిలిపారు ఈ సారైనా తన ఆశయం నెరవేరుతుందా విజయం సాధిస్తారని ప్రజలు చర్చించుకుంటున్నారు మరో పక్క నాగర్ కర్నూల్ రాజకీయ సరళి రోజు రోజుకు మారుతుంది మొన్న టి వరకు కాంగ్రెస్ జెండా మోసిన నాగం జనార్దన్ రెడ్డి బిఆర్ ఎస్ లో చేరారు. నాగం వర్గీయులు కొంతమంది నాయకులు పార్టీ వీడి నాగం వెంట రావడానికి సిద్ధంగా లేరు మెజార్టీ సభ్యులు మాత్రం నాగం వెంట బిఆర్ఎస్ లో చేరడానికి సిద్ధమయ్యారు దీంతో నియోజకవర్గంలో వివిధ పార్టీల కార్యకర్తలు రోజు. పార్టీలు మారుతున్నారు ఎప్పుడూ ఎవ్వరూ ఏపార్టీ లో ఉంటారో అర్థం కాని పరిస్థితి. 2014 .2018 ఎన్నికలలో విజయం సాధించిన మర్రి జనార్దన్ రెడ్డి మళ్ళీ ఈసారి విజయం సాధించి హ్యాట్రిక్

సాధిస్తారని బిఆర్ఎస్ వర్గాలు దీమా వ్యక్తం చేస్తుంటే కాంగ్రెస్ వర్గాలు దామోదర్ రెడ్డి కుమారుడు రాజేష్ రెడ్డి ఈసారి తప్పకుండా విజయకేతనం ఎగరవేస్తాడని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు ఇదిలా ఉంటే గత ఆరు సార్లు నియోజకవర్గంలో ఎదురులేని రాజకీయ నాయకుడిగా ఉండి ఎమ్మెల్యేగా విజయం సాధించి వివిధ శాఖలకు మంత్రిగా పనిచేసిన నాగం జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ ఆశించి టికెట్ కేటాయించకపోవడంతో ఇటీవలే బిఆర్ఎస్ పార్టీలో చేరారు దీంతో రాజకీయాలు ఒక్క సారిగా మారిపోయింది అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాగం వర్గీయులు అందరూ టిఆర్ఎస్ పార్టీలో చేరుతారా లేదా అన్నది నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఒక్కసారి నియోజకవర్గ రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే ఈ నియోజకవర్గం 1952లో ద్విసభ్య నియోజకవర్గంగా ఏర్పడింది అప్పుడు బ్రహ్మారెడ్డి .రామస్వామి లు ఎమ్మెల్యేలుగా ఎన్నికైన కావడం జరిగింది 1957లో కూడా వీరిద్దరే మళ్లీ ఎన్నికయ్యారు 1962లో పుట్టపాగ మహేంద్ర నాథ్ కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి బివి రావు స్వతంత్ర అభ్యర్థి పై విజయం సాధించారు 1967 ఎన్నికలలో వంగ నారాయణ గౌడ్ జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి జనార్దన్ రెడ్డి పై విజయం సాధించారు 1972లో వంగ నారాయణ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఏ ఆర్ రెడ్డి పై విజయం సాధించారు 1978 సంవత్సరంలో జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎం శ్రీనివాసరావు ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి బి నారాయణ గౌడ్ పై విజయ సాధించారు 1983 సంవత్సరంలో కాంగ్రెస్ అభ్యర్థి వంగ నారాయణ గౌడ్ తెలుగుదేశం అభ్యర్థి నాగం జనార్దన్ రెడ్డి పై విజయం సాధించారు 1985లో టిడిపి అభ్యర్థి నాగం జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి వంగ నారాయణ గౌడ్ పై విజయం సాధించారు 1989లో వంగమోహన్ గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థి టిడిపి అభ్యర్థి గోపాల్ రెడ్డి పై విజయం సాధించారు ఈ ఎన్నికలలో నాగం జనార్దన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు .1994 సంవత్సరంలో టిడిపి అభ్యర్థి నాగం జనార్దన్ రెడ్డి మోహన్ గౌడ్ పై విజయం సాధించారు 1999 సంవత్సరంలో టిడిపి అభ్యర్థి నాగం జనార్దన్ రెడ్డి కూచుకున్న దామోదర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థి పై విజయం సాధించారు ఎన్నికల్లో మోహన్ గౌడ్ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచారు 2004 సంవత్సరంలో టిడిపి అభ్యర్థి నాగం జనార్దన్ రెడ్డి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి టిఆర్ఎస్ అభ్యర్థి పై విజయం సాధించారు 2009 సంవత్సరంలో నాగం జనార్దన్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నుండి బరిలో దిగాక కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు ఈ ఎన్నికల్లో కూడా నాగం జనార్దన్ రెడ్డి విజయం సాధించారు 2012 సంవత్సరంలో జరిగిన ఉప ఎన్నికల్లో నాగం జనార్దన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా కాంగ్రెస్ అభ్యర్థిగా కూచుకున్న దామోదర్ రెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా మర్రి జనార్దన్ రెడ్డి బరిలో నిలిచారు ఆరోజు ఉన్న తెలంగాణ ఉద్యమ ఉధృతిలో నాగం జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి పై విజయం సాధించారు 2014 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి బరిలో నిలవగా టిఆర్ఎస్ అభ్యర్థిగా మర్రి జనార్దన్ రెడ్డి బరిలో నిలిచి కాంగ్రెస్ అభ్యర్థి కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి పై విజయం సాధించారు ఎన్నికల్లో నాగం జనార్దన్ రెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరి మహబూబ్నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎంపీగా బరిలో నిలిచారు తన కుమారుడైన నాగం శశిధర్ రెడ్డిని బిజెపి అభ్యర్థిగా నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో బరిలో నిలిచారు ఆయన మూడో స్థానానికి పరిమితమయ్యారు 2018 ఎన్నికలలో రెండోవ సారి మర్రి జనార్దన్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన నాగం జనార్దన్ రెడ్డి పై సుమారు 50 వేల పైచిలుకు మెజార్టీతో విజయం సాధించారు ఈసారి నాగం జనార్దన్ రెడ్డి బిఆర్ ఎస్ లో చేరి మర్రి జనార్ధన్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తున్నారు ఇది నియోజకవర్గం లో ఇప్పటివరకు కొనసాగిన రాజకీయ చరిత్ర ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఏ పార్టీ అభ్యర్థి నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో విజయం సాధిస్తారన్నది ఆసక్తిగా మారింది గత ఆరుసార్లు విజయ సాధించిన నాగం జనార్దన్ రెడ్డి ఇటీవల కాలం వరకు కాంగ్రెస్ పార్టీలో కొనసాగి కాంగ్రెస్ పార్టీ తన టికెట్ కేటాయించకపోవడంతో ఇటీవలే టిఆర్ఎస్ పార్టీలో చేరి మర్రి జనార్ధన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నారు గతంలో ఆరుసార్లు పరాజయాన్ని దామోదర్ రెడ్డి ఈసారి తన కుమారుడిని బరిలో నిలిపి అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకుంటున్నారు ఏది ఏమైనా రాజకీయం రోజురోజుకు మారిపోతుంది ఈసారి విజయం సాధించి హ్యాట్రిక్ సాధించాలని మర్రి జనార్దన్ రెడ్డి పట్టుదలతో తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు ఎన్నోసార్లుగా అపజయాన్ని మూటకట్టుకున్న దామోదర్ రెడ్డి ఈసారైనా విజయం వరించబోదా అనేది ఆశతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు ఏది ఏమైనా ఓటర్లు ఏ విధంగా తీర్పునిస్తారో వేచి చూడాల్సిందే.

# ప్రజల చూపు కాంగ్రెస్ వైపు....రేవూరి

**కంటాత్మకూర్ గ్రామంలో బిఆర్ఎస్ కి షాక్ కాంగ్రెస్ లో భారీ చేరికలు. పులిగిల్ల గ్రామంలోని ఉద్యమకారులను, బి ఆర్ ఎస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించిన రేవూరి**





**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 05, అక్షరం న్యూస్.**
నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ కి ఎదురు దెబ్బ తగిలింది. గతంలో ధర్మరెడ్డి కి మద్దతు తెలిపిన మాల సంఘం నాయకులు 37కుటుంబాలు బిఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరారు,నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, కంటాత్మకూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య ఆధ్వర్యంలో పార్టీలోకి రాగ హనుమకొండ రేవూరి నివాసం వద్ద కంటాత్మకూర్ గ్రామ మాల సంఘం నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి సాధారంగా ఆహ్వానించిన అనంతరం పులిగిల్ల గ్రామానికి చెందిన ఉద్యమకారులు బేతా రవీ,నల్ల రఘుపతి రెడ్డి, గ్రామ బి ఆర్ ఎస్ బిసి అధ్యక్షులు మొకిడి సుమన్, గ్రామ రైతు సమన్వయ కన్వీనర్ నల్ల బుచ్చిరెడ్డి లను పార్టీలోకి ఆహ్వానించిన పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి. రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ అనేక హామీలు ఇచ్చాడు కానీ నెరవేర్చలేకపోయాడు. ఎన్నికలు వచ్చినప్పుడు ఏదో ఒకటి చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాడని ఎన్నికల అప్పుడే పథకాలు ఏర్పాటు చేసి అవి లేకుండా నీరు కరుస్తున్నాడాని, ఈ పదేళ్లల్లో ఇవ్వన్ని గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు.బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలుగా ప్రజలను మాయమాటలతో విసుగు చెంది ప్రజలు కాంగ్రెస్ పార్టీ వారికి భరోసా ఇస్తుందన్న నమ్మకంతోని కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ప్రజలు చూపు కాంగ్రెస్ వైపు ఉంది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటాత్మకూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు భైరపాక భద్రయ్య,ప్రధానకార్యదర్శి రాయిడి రాజు, ఉపాధక్షులు పరమండ్ల మహేందర్,వర్కింగ్ ప్రెసడెంట్లు పొన్నం మహేందర్,కంటాత్మకూర్ రాజు,కోశాధికారి బొమ్మకంటి విజేందర్,సీనియర్ నాయకులు కంటాత్మకూర్ కుమార స్వామి,మండ ధనజాయ్,ఆకుల పున్ని,మంతపురి సాధనందం,గూడురు మొగిలి,పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహా కాలనీ అభివృద్ధికి కృషి చేస్తా

**మేడ్చల్ ఇంచార్జి చామకూర మహేందర్ రెడ్డి**
**కాలనీ సమీక్షా సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన మేడ్చల్ బిఆరెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, జవహర్ నగర్ మేయర్, డిప్యూటీ మేయర్.**
**ఎన్నికల అనంతరం మొదటి పనులు లక్ష్మీ నరసింహా స్వామి కాలానికే మేడ్చల్ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి.శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ అభివృద్ధి దిశగా కమిటీ పని చేస్తుంది అధ్యక్షుడు కెకె చారి. కాలనీ నుండి 250 మంది బిఆరెస్ పార్టీలో చేరిక...**

**జవహార్నగర్, అక్షరంన్యూస్:**
జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకున్న సమీక్షా సమావేశంలో కాలనీ అభివృద్ధి కోసమే కాలనీ కమిటీ పనిచేస్తుందని కాలనీ కమిటీ అధ్యక్షుడు కెకె చారి పెర్కున్నాడు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ జిల్లా బిఆరెస్ పార్టీ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి, జవహర్ మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ హాజరై కాలనీ అభివృద్ధి కోసం మేము ఈ సమావేశానికి హాజయ్యమని, మీ కాలనీ అభివృద్ధి కోసం మీతో పాటు మేము భాద్యత వహిస్తామని మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. అధ్యక్షుడు కెకె చారి, కాలనీ కమిటీ పై నమ్మకంతో మహేందర్ రెడ్డి, మేయర్, డిప్యూటీ మేయర్ మాటలకు ఆకర్షితులు అయిన కాలనీ వాసులు 100 మంది పురుషులు,150 మంది మహిళలు బిఆరెస్ పార్టీలో చేరారు.

ఈ కార్యక్రమంలో బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవ రెడ్డి, మహేష్, వెంకటేష్, బండకింది ప్రసాద్ యూత్ అధ్యక్షుడు భార్గవ్ రామ్, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ కమిటీ సభ్యులు శ్రీకాంత్, రవి, శ్రీశైలం, లక్ష్మీ నారాయణ, నరేష్, మహేందర్ రాజు, రఘు శంకర్, కిరణ్, సతీష్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# భారీ ర్యాలీతో జనసంద్రంగా మారిన జవహర్ నగర్...

**ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి...**

**జవహర్నగర్, అక్షరంన్యూస్:**

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి తలపెట్టిన భారీ ర్యాలీలో పాల్గొన్న జవహర్ నగర్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు. బాలాజీ నగర్ లోని పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ నగర్ చౌరస్తా వరకు పాదయాత్రగా భారీ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూజవహార్ నగర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిన ఘనత మన బిఆర్ఎస్ ప్రభుత్వందే అని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఎలక్షన్ల సందర్భంగా కొన్ని పందికొక్కులు కాంగ్రెస్ రూపంలో రాత్రిపూట ఇళ్లలో తిరుగుతూ పార్టీ మారాలని ప్రాధేయ పడుతున్నారని,దానికి మా కార్యకర్తలు నాయకులు కార్పొరేటర్లు సరైన సమాధానం చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లగొడుతున్నారని, ఎలక్షన్లు అయ్యేంతవరకు పందికొక్కులతో జాగ్రత్తగా ఉంటూ, వారిని తరిమి కొట్టాలని తెలియజేశారు. మల్కాజ్గిరి ఎంపీ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి నాలుగున్నర సంవత్సరాలు దాటిన ఏ ఒక్కరోజు అయినా ఈ ప్రాంతానికి వచ్చి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. అలాంటి వారికి ఓటు వేస్తే వృధా అవుతుందే తప్ప ఏలాంటి ఉపయోగం ఉండదని మంత్రి మల్లారెడ్డి అన్నారు. జవహార్ నగర్ లో డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ స్తంభాలు, బాలాజీ నగర్ లోలైటింగ్ సిస్టంతో రహదారిని నిర్మించామని, నోబెల్ స్కూల్లబ్బిలాల పేట మీదుగా శాంతినగర్ వరకు. శాంతినగర్ నుండి వైయస్సార్ నగర్ మీదుగా అంబేద్కర్ నగర్ కూరగాయల మార్కెట్ వరకు సిసి రోడ్డు వేయించిన ఘనత మన బిఆర్ఎస్ ప్రభుత్వానిదే అని, జవహర్ నగర్ కు నేను నా కొడుకు మహేందర్ రెడ్డి వాచ్మెన్ గా ఉంటూ ప్రజలకు



పని చేస్తామని మీ యొక్క ఓటు బిఆర్ఎస్ ప్రభుత్వానికి, మంత్రి మల్లారెడ్డి కే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జవహార్ నగర్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మేడ్చల్ ఇంచార్జి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు మేకల అయ్యప్ప, యువజన అధ్యక్షులు భార్గవ్ రామ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని బలపరుస్తున్న మహిళలు.



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 05, అక్షరం న్యూస్.**

పరకాల మండల లక్ష్మీపురం గ్రామంలో మాజీ గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఆముదాలపల్లి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులతో ఎన్నికల ప్రచార సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టో, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ గెలుపుతోనే సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతాయని వారు తెలిపారు. కారుగుర్తుకు ఓటేసి పరకాల అభివృద్ధి ప్రదాత చల్ల ధర్మారెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అసత్య ప్రచారాలు , కుటిల ప్రయత్నాలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. బిజెపి కాంగ్రెస్ తెలంగాణలో ఎవరు నమ్మట్లేదని , రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిని ఓట్లు వేసి లక్ష భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో లక్ష్మీపురం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు బిగ్ షాక్

### -రోజు రోజుకి చాప కింద నీరుల దూసుకెళ్తున్న బిజెపి.

**వరంగల్ జిల్లా/సంగెం/నవంబర్ 05/అక్షరం న్యూస్.**



సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. కంట కుమారస్వామి మాజీ ఎంపీటీసీ లెంకలపెల్లి స్వామి,5.వ వార్డు మెంబర్ మరియు బయ్య సారంగం మాజీ వార్డు మెంబర్ మరియు ఇండ్లు రవి మాజీ వార్డు మెంబర్ మరియు (బి ఆర్ ఎస్ ) గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మరియు ఇండ్లు సుధాకర్ ఎల్లూరు చెరువు మాజీ ఉపాధ్యక్షుడు మరియు కలకొండ సుమన్ వీరికి కండువా కప్పి పార్టీలోకీ పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగురి బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండలం అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి మరియు దామరప్పర చంద్రమౌళి మరియు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి శేషాద్రి మరియు మొండ్రాయి గ్రామ, బూత్అ ధ్యక్షుడు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లకపేట బిఆర్ఎస్ ఉప సర్పంచ్ బిజెపిలో చేరిక.

### బిజెపిలో చేరిన రాజుపేట బిఆర్ఎస్ కార్యకర్తలు.

### బిజెపి పార్టీలో చేరిన చౌటుపర్తి యువకులు



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 05, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గం లోని పరకాల మండలం మల్లకపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ బొజ్జం సునీత శ్రీనివాస్ తోపాటు మలకపేట గ్రామానికి చెందిన 50 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. వారితోపాటు పరకాల రాజుపేట అంబేద్కర్ సెంటర్ కు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. వారందరూ పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి వారికి బిజెపి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారెడ్డి ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ వర్గాలను పట్టించుకోవడంలేదని ఇలాంటి అహంకారపూరిత ఎమ్మెల్యేకు తగిన బుద్ధి చెప్పాలంటే ప్రతి ఒక్కరు బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ బిడ్డకు ఓటేసి డాక్టర్ కాళి ప్రసాద్ ను **గెలిపించాలని కోరారు.బిజెపి పార్టీలో చేరిన చౌటుపర్తి యువకులు.**

నడికూడ మండలం చౌటుపర్తి గ్రామానికి చెందిన యువకులు సుమారుగా 50 మంది మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులవుతున్నారని పరకాల లో బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావును గెలిపించేందుకు యువకులందరూ ఒక సైనికులు ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పి జయంత్ లాల్, బిజెపి సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాజవీరు, పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి , పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ రాజభద్రయ్య , బీజేవైఎం జిల్లా ప్రధాన ఎరుకల దివాకర్ , బీజేవైఎం మండల అధ్యక్షుడు సుధీర్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలో రైతులకు కరెంట్ కష్టాలు

### బి.ఆర్.యస్.అధికారంలో రైతులకు 24 గంటల కరెంట్. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా .







**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 05, అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం వెంకటాపుర్ , సింగరాజుపల్లి, ఆత్మకూరు మండలం లో కటాక్షపూర్ నీరుకుల్లా హౌస్బురుజు గ్రామలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పరకాల బి.ఆర్.యస్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత 60 ఏండ్ల కాలంలో ఏమి చేయలేదని, మళ్ళీ గెలిస్తే చేయబోయేది ఏమి లేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో కరెంట్ కష్టాలు రైతులకు తెలుసని, నేడు రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని అన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి అడబిడ్డలకు నెలకు రూ.3000 చొప్పున సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా సీఎం కేసీఆర్ అమలు చేయబోతున్నారని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పరిపాలన సౌలభ్యం కోసం నూతన మండల ఏర్పాటు చేసుకున్నాం. దామెర మండల ఏర్పాటుతో అన్ని గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## క్యాతనపల్లిలోని10వ వార్డులో గడపగడపకు బిఆర్ఎస్ ప్రచారం

### కౌన్సిలర్ పనాసరాజు బృందం

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,నవంబరు5, (అక్షరం న్యూస్): మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గల క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని-10వ వార్డులొ ఆదివారం అక్కడి వార్డు కౌన్సిలర్ పనస రాజు ఆధ్వర్యంలో ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆ నేపద్యంలో చెన్నూరు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బాల్క సుమన్ యొక్క కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఆ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను అందరికి వివరించారు.దాంతో రాష్ట్రంలో కెసిఆర్ ను ముఖ్యమంత్రిగా చేయాలని అలాగే చెన్నూరులో బాల్క సుమన్ యొక్క కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ముమ్మరంగా ప్రచారం చేసారు.ఆ కార్యక్రమంలో-10వ వార్డు కౌన్సిలర్ పనాస రాజు,యువ నాయకులు ఎనంక శ్రీను,రాజశేఖర్,పిట్టల రాజయ్య,లక్ష్మినారాయణ,నల్లాల మురళి,క్యాతనపల్లి మున్సిపాలిటీలొని వివిధ వార్డులకు చెందిన కౌన్సిలర్లు అలుగుల సత్యం-లలిత,పోలం సత్యం,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ప్రచార రథం ఫ్లెక్సీ చించివేసిన కాంగ్రెస్



**హనుమకొండ/ పరకాల/ నవంబర్ 05, అక్షరం న్యూస్.**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్లో కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతున్న క్రమంలో అటుగా వచ్చిన బిఆర్ఎస్ ప్రచార వాహనం అంబేద్కర్ సెంటర్ కు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో కాంగ్రెస్ సమావేశం నిర్వహిస్తుండగా బిఆర్ఎస్ వాహనం బస్టాండ్ కూడాలికి రావడంతో కాంగ్రెస్ నాయకులు ప్రచార రథ ఫ్లెక్సీని చించివేశారు.

## రాకేష్ రెడ్డి పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన గట్టికొప్పుల రాంబాబు,రాదారపు శివకుమార్ ....!!



ఇటీవలే బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన రాకేశ్ రెడ్డి బీజేపీనీ,బీజేపి పార్టీ నాయకులను కించపరిచే విధంగా మాట్లాడడం పాలు తాగిన రొమ్మును గుద్దడం లాంటిదే అనీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు వ్యాఖ్యానించారు,అదే విధంగా ఎప్పటి నుండో అదికార బిఆర్ఎస్ పార్టీకీ కోవర్టుగా మారి ఇసుక క్వారీలు పొంది, జిల్లా బీజేపి పార్టీలోని నాయకులను ఇబ్బందులకు గురి చేస్తూ,ఉసరవెల్లి లాగా రంగులు మార్చే నువ్వు తల్లి లాంటి పార్టీ నీ,గుజ్జుల ప్రేమెందర్ లాంటి అగ్రనాయకులను విమర్శించే స్థాయి నీది కాదు అనీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు శివ కుమార్ ధ్వజమేత్తడం జరిగింది.

అలాగె రాకేశ్ రెడ్డి నీకు భారతీయ జనతా పార్టీ ఇచ్చిన గుర్తింపు వల్లే ఇలా బిఆర్ఎస్ పార్టీ కీ అమ్ముడుపోయావు.లేకుంటే నిన్ను ఎవ్వడు పట్టించుకునే వారు ఉండరు.ఎలక్షన్స్ టైమ్ కాబట్టీ కేసిఆర్ నిన్ను కలిశాడు లేకుంటే ప్రగతి భవన్ గేటు కూడా ముట్టుకోనివ్వరు అనీ బీజేపీ నాయకులు విరుచుకుపడ్డారు.ఈ కార్యక్రమం లో పరకాల అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, కో కన్వీనర్ రతన్ కుమార్,16 డివిజన్ అధ్యక్షుడు గోధసి అశ్విన్ ,15 డివిజన్ అధ్యక్షుడు బిల్లా రమేష్, సోషల్ మీడియా జాయింట్ కన్వీనర్ పూరుగొండ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో భారీ చేరికలు.



**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 05/అక్షరం న్యూస్.**

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి నివాసంలోని పరకాల నియోజకవర్గంలోని సంగెం మండలం పల్లార్ గూడ పోచమ్మ తండా గ్రామానికి చెందిన సుమారు 20 మంది యువకులు పల్లార్ గూడ పోచమ్మ తండా బూత్ అధ్యక్షులు బాదావత్ రాజన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీల నుండి బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.పార్టీలో చేరిన వారు ధరంసోత్ సంతోష్,ధరంసోత్ సరయ్య, అజ్మీర మురళి, అజ్మీర నితిన్, వాంకుడోత్ పందు,వాంకుడోత్ గణేష్ తదితరులు.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోలుగురి శ్రీనివాస్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి భూక్య వెంకన్న, మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు రంగరాజు కృష్ణ,గోనె ముకుందం,నాగబెల్లి శ్రీనివాస్,గీసుగొండ మండల అధ్యక్షులు నిమ్మగడ్డ జాన్ విక్రమ్,అరకట్ల ప్రవీణ్, మరిపూడి శ్రీనివాస్,కొంగర రవికుమార్, కాసగాని రాజ్ కుమార్,కాసగాని సాయి కుమార్, కాగితాల సాయి కుమార్, సభావాత్ నాగరాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంగారంలో కారు జోరు

### - బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### - జెజ్జరి నర్సింహారావు ఉపసర్పంచ్



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం /నవంబర్ 5(అక్షరం న్యూస్)**

గంగారంమండలంలో జెజ్జరి నర్సింహారావు ఉపసర్పంచ్ గ్రామ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఐదవరోజు ఇంటింటికి ప్రచారం చేయడం జరిగినది. సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ని భారీ మెజారిటీతో గెలిపించడానికి మా వంతుగా మా వార్డ్ ప్రజల సహకారంతో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వచ్చాయని తెలిపారు. మా ములుగు కు బడే నాగజ్యోతి ఇంటికి పెద్ద బిడ్డ ని తెలిపారు. బి. ఆర్.ఎస్ ప్రవేశపెట్టిన 2000 రూపాయల పింఛన్లు, కళ్యాణ లక్ష్మి, డబుల్ బెడ్ రూమ్, బతుకమ్మ చీరలు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ఏవైతే ఉన్నాయో ప్రజలను ఆకర్షితులను చేశాయని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో బడే నాగజ్యోతి ను గెలిపించాలని కోరుకుంటున్నారనీ తెలిపారు. బడే నాగజ్యోతి ములుగు నియోజకవర్గానికి ప్రతి ఇంటికి పెద్ద బిడ్డ లాగా అని, వార్డు ప్రజలకు జెజ్జరి నర్సింహారావు సందీప్ చిన్న కొడుకు లాగా అని వార్డ్ ప్రజలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బి.అర్.ఎస్. జోగి సంజీవరావు జెజ్జరి లక్ష్మన్ రావు సిద్దబోయిన రవికుమార్ రాంబాబు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



**జనగామ/పాలకుర్తి నవంబర్ 05/ అక్షరం న్యూస్ /**

మండలం శాతపురం గ్రామ కాంగ్రెస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లెపు యాదగిరి, దర్దేపల్లి,గ్రామానికి చెందిన యాదవ యూత్ అధ్యక్షులు జే.రమేష్, అధ్వర్యంలో 20 మంది, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ లో ఆదివారం చేరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తను, కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కొంతమంది నాయకులు మభ్యపెట్టి మోసం చేస్తారని, వారి మాటలు నమ్మకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శిలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



జనగామ/పాలకుర్తి/ నవంబర్ 05/ అక్షరం న్యూస్/ మండలం శాతపురం గ్రామ కాంగ్రెస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లెపు యాదగిరి, దర్దేపల్లి,గ్రామానికి చెందిన యాదవ యూత్ అధ్యక్షులు జే.రమేష్, అధ్వర్యంలో 20 మంది, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ లో ఆదివారం చేరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బి ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తను, కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కొంతమంది నాయకులు మభ్యపెట్టి మోసం చేస్తారని, వారి మాటలు నమ్మకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శిలు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వనవాసి విద్యార్థులకు నల్లూరి దంపతులు దుస్తులు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 5

వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థులకు దీపావళి సందర్భంగా నల్లూరి పాండురంగారావు లలిత దంపతులు 30 మంది విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. అంతేకాకుండా విద్యాలయమునకు అవసరమైన గ్యాస్ పొయ్యిని కూడా వితరణగా అందజేశారు. తదుపరి శివరాజు కిషోర్ ( బంకు కిషోర్) కుమార్తె శ్రీ జోషిక జన్మదిన సందర్భంగా వనవాసి విద్యార్థులకు ఒక పూట భోజనమును ఏర్పాటు చేశారు. దాతలకు నిలయ కమిటీ సభ్యులు హృదయ పూర్వకమైన కృతజ్ఞతాభివందనములు తెలియజేశారు.

## ఖమ్మంలో అప్రకటిత ఎమర్జెన్సీ, ఎక్కడ చూసినా మంత్రి పువ్వాడ అరాచకాలే.... తుమ్మల



**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 5 / అక్షరం న్యూస్ :/**

ఖమ్మం నియోజవర్గంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని మంత్రి పువ్వాడ అజయ్ పై వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు నమోదు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు ధ్వజమెత్తారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 45 డివిజన్, లో తుమ్మలమిత్ర మండలి సభ్యుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఎక్కడికి వెళ్లినా మంత్రి అరాచకాల గురించే చెప్పటం సిగ్గుచేటు అన్నారు. మంత్రి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన పాపానికి సాయి గణేష్ అనే యువకుని అక్రమ కేసులు పెట్టి వేధించి, అతని ఆత్మహత్యకు కారణం అయ్యారని ఇది చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఇలాంటి అరాచకాలు అడ్డుకట్ట వెయలనే తలంపుతో సోనియా గాంధీ రాహుల్ గాంధీ పట్టుబట్టి నన్ను ఖమ్మం నుంచి పోటీ చేయించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకృష్ణ, ఎర్నేని రామారావు కార్పొరేటర్లు దుద్దుకూరు వెంకటేశ్వరరావు, దీపక్ చౌదరి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 73,874 మెగావాట్లకు చేరుకున్న ఎన్టిపిసి

జ్యోతి నగర్ నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ విద్యుత్తు రంగ రారాజు ఎన్టిపిసి లిమిటెడ్ తన స్థాపిక సామర్థ్యాన్ని 73,874 మెగావాట్ల కు చేరుకుంది. గుజరాత్ లోని దయాపూర్ విండ్ పవర్ 50 మెగావాట్ల మొదటి ప్రాజెక్టు శనివారం కమర్షియల్ ఆపరేషన్స్ డిక్లేర్ చేయడంతో ఎన్టిపిసి స్థాపిత సామర్థ్యం 73,874 మెగావాట్లకు చేరగా రినోవబుల్ ఎనర్జీలో 3364 మెగావాట్లకు చేరుకుంది. సాంప్రదాయ అయిందని వనరులతో సౌర విద్యుత్ పవన విద్యుత్తు కలిపి ప్రస్తుతం ఎన్టీపీసీ 3364 మెగావాట్ల సామర్థ్యానికి చేరింది అంతేగాక మరో 15 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి వీటి సామర్థ్యం 6210 మెగావాట్లు. ఎన్ టి పి సి లిమిటెడ్ 2020 అక్టోబర్ 7న తనకు అనుబంధంగా ఆర్ఇసి రేణువులు ఎనర్జీ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుంది. 2032 నాటికి 60 వేల మెగావాట్ల సాంప్రదాయ అయిందన్న వనరులను విద్యుత్తు చేరుకునే దిశగా ముందుకు పోతోంది. కాగా గుజరాత్లో నిర్మించే 450 మెగావాట్ల పవన విద్యుత్ కాంప్లెక్స్ లో మొదటి యూనిట్ 50 మెగావాట్లు ప్రారంభం కావడంతో ఎన్టిపిసి పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 100 మెగావాట్లు కు చేరుకుంది.



# ముదిరాజులకు అండగా నిలిచేది బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్

ముదిరాజ్ కులస్తులకు

సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ ది

శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్






**జ్యోతి నగర్ నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్రంలోని ముదిరాజ్ కులస్తులకు అండగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం రామగుండం నియోజకవర్గం ఎన్టిపిసి లక్ష్మీ నరసింహ గార్డెన్ లో జరిగిన ముదిరాజ్ మహాసభ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడారు... సీఎం కేసీఆర్ గారి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే ముదిరాజ్ జీవితాల్లో వెలుగులు నిండాలని అన్నారు. ముదిరాజ్ కులస్తులకు చెరువుల లైసెన్సులు అందించింది ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర రాజధానిలోముదిరాజ్ కుల ఆత్మ గౌరవ గౌరవ భవన నిర్మాణం కోసం సీఎం కెసిఆర్ గారు ఐదు ఎకరాల స్థలం తో పాటు ఐదు కోట్ల రూపాయల అందించి ముదిరాజ్ కులస్తుల పై సీఎం కేసీఆర్ గారికి ఉన్న అభిమానాన్ని చాటారని అన్నారు. ముదిరాజ్ బిడ్డనైనా తనకు క్యాబినెట్ హోదా కల్పించి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ గా చేసింది సిఎం కేసీఆర్ అన్నారు. ముదిరాజ్ కుల బాంధవులు అంతాబీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరు కంటి చందర్ ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి తరాల వీరేష్...

- కండువా కప్పి ఆహ్వానించిన మురళి నాయక్...
- కాంగ్రెస్ తోనే సామాజిక అభివృద్ధి సాధ్యం.. మురళి నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 5/అక్షరం న్యూస్:-**

కేసముద్రం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తరాల వీరేష్ మానుకోట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మురళి నాయక్ సమక్షంలో ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ లో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ప్రభు రాణి,మండల కార్యదర్శి ధనమ్మ, యూత్ ప్రధాన కార్యదర్శి సాయి,కోశాధికారి భరత్ తో పాటు 40 మంది బిఆర్ఎస్ నాయకులు చేరారు.ఈ సందర్భంగా మురళి నాయక్ వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తరాల వీరేష్ మాట్లాడుతూ..మానుకోట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ తోనే సాధ్యమవుతుందనే విశ్వాసంతోనే కాంగ్రెస్లో చేరడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా బిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటేనని ఈ రెండు పార్టీలు గల్లీలో కొట్లాడుకుంటూ ఢిల్లీలో దోస్తీ చేసుకుంటాయని అన్నారు.బిఆర్ఎస్ కి ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనని పేర్కొన్నారు.నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం మబ్బ పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగుల సమస్యలను విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో నిరుద్యోగులందరూ బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు కోరారు.అనంతరం నిరుద్యోగులందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ కు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి తన నామినేషన్ ఖర్చుల నిమిత్తం ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లం నాగేశ్వరరావు,సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్,పోలెపాక నాగరాజు,మురళి,తరాల సుధాకర్,గణేష్,యకాంబరం,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కొడకండ్ల, నవంబర్05(అక్షరం న్యూస్):**

కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మరియు టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కోల రామ్మూర్తి మరియు సలీం, సోమన్న బీఆర్ఎస్ పార్టీ విడిచి కాంగ్రెస్ పార్టీలోకి హనుమండ్ల ఝాన్సి రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నునేముంతల సోమనర్శయ్యా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్లా,పాలకుర్తి యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్, సీనియర్ నాయకులు వళ్ళబోజు రమేష్,దర్మరపు బిక్షపతి, జగన్మోహన్ రెడ్డి,మార్గం వంశీకృష్ణ, శివ,అనిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బి ఆర్ ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు

జనగామ/పాలకుర్తి / నవంబర్ 05/ అక్షరం న్యూస్ /మండలంలోని సిరిసన్న గూడెం వావిలాల తొర్రూరు నారబోయిన గూడెం నలిగాని తండా గుడికుంటతండా పాలకుర్తి గ్రామాల నుండి సర్పంచు మాజీ సర్పంచ్ లు వార్డు మెంబర్లు నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు .రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సైనికుల పని చేయాలని అన్నారు . పార్టీలో చేరిన వారిలో సిరిసన్నగూడెం గ్రామ సర్పంచ్ కొత్త కరుణ రిటైర్డ్ హెచ్ఎం దొంగరి సోమయ్య ఆయా గ్రామాల మాజీ సర్పంచులు సూదగాని రవి గురువయ్య చిలువేరు కృష్ణమూర్తి నాయకులు పసులాది యాక స్వామి పులి ఆంజనేయులు గోరియా యాకయ్య మల్లయ్య తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి సర్పంచులు గిరగాని హేమలత బక్క పుల్లయ్య నాగభూషణం నాయకులు జలగం కుమార్ గంగు కృష్ణమూర్తి బి. భాస్కర్ శ్రీనివాస్ కె.నాగయ్య కడుదూరిప్రభాకర్ రాజేష్ నాయక్ సురేష్ పి.గణేష్ వేణు హరీష్ శ్రీనివాస్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కుందన్ కలిసి పని చేద్దాం

### కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



**జనగామ/పాలకుర్తి /నవంబర్ 05/ అక్షరం న్యూస్/**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలసి పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు .అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని ఆమె తెలిపారు . కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని గ్రామాలలోని ప్రతి ఇంటికి చెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో దయాకర్ రావు ఓడించేందుకు ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు .దయాకర్ రావు చెప్పే మాయ మాటలు ఎవరు నమ్మవద్దని భయపడవద్దని అందరికీ అండగా ఉంటానని చెప్పారు .కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 26 సంవత్సరాల క్రితం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకుంటున్నాడని 26 ఏళ్ల యశస్విని రెడ్డి చేతిలో ఓటమి తప్పదని ఆమె అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ నిరంజన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ హమ్యానాయక్ మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి సురేష్ కృష్ణమూర్తి నాయకులు వెంగళరావు జలగం కుమార్ రవీందర్రావు గంగు కృష్ణమూర్తి మల్లారెడ్డి ప్రభాకర్ భాస్కర్ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ ఎల్లయ్య నాగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణకు మోదీ అడ్డు

**తొలి అసెంబ్లీలోనే వర్గీకరణకు తీర్మానం చేసినం**

**బిల్లు పెట్టకుండా కేంద్ర ప్రభుత్వం తాత్సారం**

**దేశంలో ఎక్కడాలేనివిధంగా దళితబంధు**

**హైదరాబాద్లో మాదిగల ఆత్మగౌరవ భవనం**

**సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం**

**వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు**

**మాట తప్పిన పార్టీ బీజేపీ: వంగపల్లి**

**వర్గీకరణ పేరుతో మోసం: మేడి పాపయ్య**



కవాడిగూడ, నవంబర్ 5: తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు మొదటి అసెంబ్లీలోనే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి ఢిల్లీకి పంపారని వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టంచేశారు. కానీ, కేంద్రంలోని మోదీ సర్కార్ వర్గీకరణ తీర్మానంపై నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేస్తున్నదని ఆరోపించారు. హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన మాదిగ యుద్ధభేరి సభకు మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ ఎన్నో ఏండ్లుగా నిరంతరం పోరాడుతున్నదని అన్నారు.

స్వరాష్ట్రం సిద్ధించాక, తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించిందని తెలిపారు. నాటి ఉప ముఖ్యమంత్రులు తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరితో తీర్మాన కాపీలను ఢిల్లీకి పంపించామని గుర్తుచేశారు. మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ప్రధాని మోదీని కలిసి, వర్గీకరణపై అసెంబ్లీ తీర్మాన కాపీని అందజేశారని స్పష్టంచేశారు. కానీ, మోదీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోకుండా తాత్సారం చేసిందని విమర్శించారు. శాసన సభ పంపిన తీర్మానంపై పార్లమెంట్‌లో ప్రత్యేక చట్టం చేయడానికి మోదీ ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటో తెలియట్లేదని అన్నారు. జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, ఎస్సీ వర్గీకరణ కల బీఆర్ఎస్ సాకారం చేస్తుందని స్పష్టంచేశారు.

బీఆర్ఎస్‌కే మాదిగల మద్దతు

బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి, తొమ్మిదిన్నరేండ్లు గడిచినా ఊసే ఎత్తలేదని టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపించినా కేంద్రం పట్టించుకోలేదని మండిపడ్డారు. మంత్రి హరీశ్‌రావు హామీ ఇస్తే వారం రోజుల్లో మాదిగల భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని, ఆ సభకు సీఎం కేసీఆర్‌ను తీసుకురావాలని కోరారు. మాదిగల పూర్తి మద్దతు బీఆర్ఎస్‌కే ఉంటుందని స్పష్టంచేశారు. ఎమ్మార్పీఎస్ పేరుతో కొంతమంది వ్యక్తులు మాదిగలను వర్గీకరణ పేరుతో మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు సువర్ణ రాజు, రాష్ట్ర నాయకులు సండ్ర వెంకటయ్య, బంగారి శ్రీనివాస్, బాబురావు, మహిళా అధ్యక్షురాలు రుక్కమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దళితబంధుతో దళిత అభ్యున్నతి

దళితజాతి అభ్యున్నతి కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని తీసుకొచ్చారని హరీశ్‌రావు చెప్పారు. తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా రూ.10 లక్షల సాయం అందజేసి, దళితులను ఓనర్లుగా, వ్యాపారులుగా మార్చారని పేర్కొన్నారు. జిల్లాకో ఎస్సీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి దళిత విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. నియోజకవర్గానికో ఎస్సీ గురుకులం, రాష్ట్రవ్యాప్తంగా 50 ఎస్సీ మహిళా డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేశామని వెల్లడించారు.

ఎస్సీలకు ఇచ్చిన అసైన్డ్ భూములను పట్టా భూములుగా గుర్తిస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టారని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్‌లో మాదిగల ఆత్మగౌరవ భవనం నిర్మించి, సదాలక్ష్మి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యమ పార్టీ అయిన బీఆర్ఎస్ ఎమ్మార్పీఎస్ చేస్తున్న ఉద్యమాన్ని గౌరవిస్తుందని చెప్పారు. ప్రభుత్వ దవాఖానల్లో డైట్, శానిటైజేషన్ విభాగాల్లో ఎస్సీ రిజర్వేషన్స్ అమలు చేస్తున్నామని వివరించారు. ఇరిగేషన్ కాంట్రాక్టుల్లో కూడా రిజర్వేషన్స్ తెచ్చామని స్పష్టంచేశారు. నామినేటెడ్ పదవుల్లో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# పోల్ ఏజెంట్ల నియామకం అభ్యర్థికే

**అధికారం పోలింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్లకు నోఎంట్రీ**

**100 మీటర్ల పరిధిలో ప్రచారం నిషిద్ధం: ఈసీ**

హైదరాబాద్, నవంబర్ 5: ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమంతట తామే పోలింగ్ ఏజెంట్లను నియమించుకోవచ్చని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, వాటర్ బాటిళ్లు, స్నాక్స్, ఆహార పదార్థాలను అనుమతించేది లేదని చెప్పింది. పోలింగ్ స్టేషన్ నుంచి 100 మీటర్ల పరిధిలో కార్డ్‌లెస్ ఫోన్లు, వైర్‌లెస్ సెట్లు, స్పై కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ డివైజ్ ల వినియోగాన్ని నిషేధిస్తున్నట్టు తెలిపింది. ఈ మేరకు మార్గదర్శకాలు జారీచేసింది. ప్రతి అభ్యర్థి తన పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో ఒక్కో ఏజెంట్, రిలీవర్ ఏజెంట్‌ను నియమించుకోవచ్చు. మాక్ పోలింగ్ నుంచి ఈవీఎంలను సీజ్ చేసే వరకు ఏజెంట్లు పోలింగ్ కేంద్రాల్లో ఉండొచ్చు. పోలింగ్ ఏజెంట్‌కు ఓట రు గుర్తింపు లేదా మరేదైనా ఇతర గుర్తింపు కార్డు ఉండాలి. కేంద్రంలో ఏజెంట్లను జాతీ య, ప్రాంతీయ, రిజిస్టర్డ్ పార్టీలవారీగా ప్రాధాన్య క్రమంలో కూర్చోబెడతారు.

## పల్లాను కలిసిన కేసిరెడ్డి పల్లి బీఆర్ఎస్ శ్రేణులు





బచ్చన్నపేట/నవంబర్6/అక్షరం న్యూస్:

జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యలను బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డి పల్లి బీఆర్ఎస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసిరెడ్డి పల్లి గ్రామం నుండి వెళ్తున్న పల్లా ఆగి కార్యకర్తలతో ముచ్చటించారు. తమ గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, ఇమ్మడి జితేందర్ రెడ్డి, భాస్కర్ గౌడ్, చల్ల అనిల్ రెడ్డి, బాపిరాజు, తిరుపతి గౌడ్, అంజయ్య, గాలి తిరుపతి, తుడుం యాదగిరి, రాజు, లింగం తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరిస్తేనే ప్రాణాలకు రక్షణ...

**- విలేకరులకు ఉచితంగా హెల్మెట్లను పంపిణీ చేసిన జితేందర్ రెడ్డి**



బచ్చన్నపేట/నవంబర్6/అక్షరం న్యూస్:

హెల్మెట్ ధరిస్తేనే వాహనదారుల తలకు రక్షణ కలిగి ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, సామాజిక వేత్త ఇమ్మడి జితేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండలంలోని విలేకరులకు ఉచితంగా హెల్మెట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విలేకరులు తమ వృత్తి రీత్యా వార్తల సేకరణకు బైక్ పై వెళ్లే క్రమంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. హెల్మెట్ వాడకంతో తమ జీవితాలకే రక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, కేసిరెడ్డి పల్లి ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు మల్లవరం వెంకటేశ్వర్ రెడ్డి, కేసిరెడ్డి పల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాపర్తి హరిప్రసాద్, నర్రా భాస్కర్ రెడ్డి, పాత్రికేయులు మేకల శ్రీనివాస్ రెడ్డి, రెడ్డబోయిన హరికుమార్, సందేల బాలసిద్ధులు, వనబోయిన వెంకటేష్ గౌడ్, జంగిలి సాయి బాబా, చింతల మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను పాతాళానికి తొక్కి ఆకాశాన్ని అందుకున్న చొప్పదండి ఎమ్మెల్యే

**దళిత సంక్షేమ సంఘం డి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ**



కరీంనగర్ జిల్లా బ్యూరో,05 నవంబర్ (అక్షరం న్యూస్):

చొప్పదండి నియోజకవర్గం లో బోయిన్పల్లి మండల కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ కిరణ్ మాట్లాడుతూ ప్రజలను పాతాళానికి నెట్టివేసి చొప్పదండి ఎమ్మెల్యే ఆకాశానికి నిచ్చనలేసి అందలం ఎక్కడని అన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో గత ఐదు సంవత్సరాల నుండి కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కులకే చొప్పదండి ఎమ్మెల్యే పరిమితమయ్యారని ఎలాంటి ప్రత్యేక నిధి చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకు రాలేదని గ్రామ గ్రామాన ప్రజలు ప్రశ్నించి నిలదీస్తున్న తరుణాన్ని చూస్తే అందరికీ అర్థమవుతుందని అన్నారు నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో దళిత సంక్షేమ సంఘం మరియు దళిత విద్యార్థి సంఘం నాయకులు నిజోకవర్గ స్థాయి కార్యకర్తలు అందరూ కలిసి టిఆర్ఎస్ అభ్యర్థి ఓటమికి నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు.నవంబర్ రెండవ వారంలో జరిగే చొప్పదండి నియోజకవర్గం స్థాయి( దళిత సమరభేరి సభను) విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా నాయకులు ఎడపల్లి వంశీ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు కోడి పరమేశ్వర్ సీనియర్ దళిత నాయకులు నల్లాల శ్రీనివాస్ మరియు విద్యార్థినాయకులు ఎస్ రాజేందర్. కుమార్ తో పాటు బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తిథి కార్యక్రమానికి హాజరైన ప్రణవ్



కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/ నవంబర్05 (అక్షరం న్యూస్):నియోజకవర్గం లోని సిర్సపల్లి గ్రామంలో సబ్బని వెంకట్ తండ్రి సంపత్ తిది కార్యక్రమానికి ఆదివారం కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్, వెంకట్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## నాయకుడు అంటే ప్రజల్లో ఉండాలి, మీరు పిలిస్తే పలికేలా ఉండాలి : కందాల



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 5 / అక్షరం న్యూస్ :/ ఖమ్మం రూరల్ మండలంలో రామన్నపేట, దానివాయిగూడెం కామంచికల్ మరియు పడమటి తండా, దారేడు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన పాలేరు నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీ కందాల ఉపేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల విచ్చేసిన సందర్భంగా నాకు అపూర్వ స్వాగతం పలికిన గ్రామస్థులకు, బిఆర్ఎస్ నాయకులకు నా యొక్క హృదయ పూర్వక ధన్యవాదాలు. నాయకుడు అంటే ప్రజల్లో ఉండాలి,మీరు పిలిస్తే పలికేలా ఉండాలి అని తెలిపారు. కామంచికల్ గ్రామానికి నాకు గత 15 సంవత్సరాల నుంచి అనుబంధం ఉందని అన్నారు. మీరు ఏది అడిగినా పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క పని చేశాను. మీ గ్రామపంచాయతీ నిధులు అడిగిన దాని కంటే ఎక్కువ ఇచ్చాను. నన్ను మీరు ఎవరు అడగలేదు, దానవాయిగూడెం నుండి దారేడు రోడ్డు కావాలని నేనే ఈ రోడ్డు విస్తీర్ణం చేయాలని అనుకోని, కొన్ని తరాల కోరిక అయినా రోడ్ మంజూరు చేయించా, ప్రస్తుతం రోడ్డు పనులు జరుగుతున్నాయి. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి,వాటిని కూడా పరిష్కారం చేస్తామని తెలిపారు. అలాగే మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ మ్యానిఫెస్టో అన్ని వర్గాల వారికి మేలు చేకూర్చుతుంది అని తెలిపారు. కావున వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి,నియోజకవర్గ అభివృద్ధికి మీ యొక్క తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిరంజన్, రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణు జడ్పిటిసి వర ప్రసాద్, మెదరమెట్ల శ్రీనివాసరావు ఎంపీటీసీ కళింగ రెడ్డి ఉపసర్పంచ్ ప్రభాకర్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాసరావు జంగాల ఎర్రఉపేందర్, భరత్ చెరుకూరు వెంకన్న తొండల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.,

## "కెసిఆర్ కాదు మంత్రులంతా వచ్చినా "వనమా" ఓటమిని ఆపలేరు"

**కొత్తగూడెం అభివృద్ధి జరిగిందే కాంగ్రెస్ వల్లే**

**కేసీఆర్ నిధీ నోరా ముర్రేడు వాగా సీఎం కెసిఆర్ పై విమర్శలు గుప్పించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్. 05/ అక్షరం న్యూస్బీ కొత్తగూడెం అభివృద్ధి గురించి కెసిఆర్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు ఎద్దేవాచేశారు. 50 సంవత్సరాల్లో కొత్తగూడెం అభివృద్ధికి కాంగ్రెస్ ఏమేమి చేసిందో, ఎన్ని నిధులు కేటాయించిందో నువ్వు కొనుక్కున్న మీ ఎమ్మెల్యే ను అడగాలన్నారు. అసలు మీరు ఎం అభివృద్ధి చేశారని మీ మొహం చూసి ఓటయాలనీ ఏ మొహం పెట్టుకుని అడుగుతారని ఎద్దేవా చేశారు. నియోజకవర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్నో నిధులు కేటాయించి కిన్నెరసాని జలాలను కొత్తగూడెంకు తేవడం మొదలు, కేటిపిఎస్ నిర్మాణం, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికరించడం, కొత్తగూడెం నియోజకవర్గంలో ఎన్నో రోడ్లు వేశామని, కెఎస్ఎం (మైనింగ్) కాలేజ్, రుద్రంపూర్ పాలిటెక్నిక్ కాలేజ్, కొత్తగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి, ముర్రేడు వాగుబ్రిడ్జి, నవభారత్ వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశామని దానికి నిలువెత్తు నిదర్శనం నిండు సభలో మీ పక్కన ఉన్న వనమా వెంకటేశ్వర రావు అన్నారు. అసలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎం అభివృద్ధి చేసిందని కెసిఆర్ మొఖం చూసి ఓటేయాలని ప్రశ్నించారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి అంత గతంలో మా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసినవె తప్ప కొత్తవి ఎం చేయలేదన్నారు. నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ ఆయన కుమారుడు కేటీఆర్ వచ్చినా ఇక్కడ ఒరిగేది ఏమీ లేదన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలే బిఆర్ఎస్ ఓటమికి కారణమవుతాయని అన్నారు. పదేళ్లపాటు పాలకులు కొనసాగించిన అన్యాయాలు అక్రమాలను ప్రజలు ఎండగట్టడం ఖాయమని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కృషి చేయాలి...

**- ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు నాగమధు యాదవ్**



కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజూరాబాద్/ నవంబర్05 (అక్షరం న్యూస్): కాంగ్రెస్ పార్టీ గెలుపు ప్రతి ఒక్క కార్యకర్త సైనికునిలా పని చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎన్ఎన్ఎయుఐ రాష్ట్ర అధ్యక్షులు నాగమధు యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్ఎస్ యుఐ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ ఎన్నికల్లో హుజూరాబాద్ నియోజకవర్గం పై కాంగ్రెస్ జెండా ఎగురవేసే దిశ గా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీలకు ప్రజలకు క్షుణ్ణగంగా వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ముమ్మాటికి నువ్వు చేసింది ద్రోహమే

**బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేయని వాడివైతే బయటకి ఎందుకు వెళ్లావు**



కరీంనగర్ బ్యూరో, హుజురాబాద్/నవంబర్05 (అక్షరం న్యూస్): జమ్మికుంట జడ్పిటిసి శ్రీరామ్ ముమ్మాటికి పార్టీకి ద్రోహమేనని బిఆర్ఎస్ నాయకుడు మాచన పెల్లి మాజీ సర్పంచ్ పార్లపల్లి రమేష్ అన్నారు. ఆదివారం జమ్మికుంట టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇన్నాళు మంచివాడైనా కౌశిక్ రెడ్డి ఎన్నికల సమయంలోనే మంచివాడు కాలేకపోయాడా అని ప్రశ్నించాడు. ఇన్నాళ్లు ప్రతి విషయంలో నీకు వెన్నంటి ఉండి నిన్ను సోదరునిగా భావించిన వ్యక్తికి నమ్మకద్రోహం చేశావన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ద్రోహం చేయని వాడివైతే పార్టీని వదిలి బయటకు ఎందుకు వెళ్లావు చెప్పాలని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నీలాంటి ఎంతోమంది విద్యార్థులు తెలంగాణ కోసం జైలు జీవితంతో పాటు తమ ప్రాణాలను కూడా త్రునప్రాయంగా వదిలేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉన్నావని నిన్ను నమ్మి పదవి కట్టబెట్టిన పార్టీకి ద్రోహం చేసి తిన్నింటి వాసాలు లెక్కపెట్టినావు అన్నారు. డబ్బులకు ఆశపడని వాడివైతే ఇన్నాళ్లు ఎందుకు పార్టీ నుంచి బయటకు వెళ్లలేదని,ఎన్నికల సమయంలోనే వేరే పార్టీలు గుర్తొచ్చాయా అన్నారు. మతతత్వ పార్టీలోకి వెళ్లిన నువ్వు కూడా వ్యక్తిత్వం గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లిచినట్టే ఉంది అన్నారు. నీకు అవసరమున్న సమయంలో మంచివాడైన కౌశిక్ రెడ్డి ఇప్పుడు చెడ్డ వాడుగా కనబడుతున్నాడా అని అన్నారు. నీ మాటలు చూస్తే రేవు దాటేదాకా ఓడ మల్లన్న రేవు దాటినాక బోడి మల్లన్న అన్నట్టు ఉందన్నారు. నీలాంటి వాడి గురించి ప్రజలకు తెలియాలని చెప్పాడు తప్ప నీతో పార్టీకి గాని కౌశిక్ రెడ్డి కాని 1 శాతం కూడా నష్టం లేదని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు విజ్ఞులు, గతంలో లాగా సెంటిమెంటు డైలాగులు చెప్పి ఓట్లు దండు కుందామంటే అది మీ పొరపాటే అన్నారు. తెలంగాణ రాష్ట్ర రథసారధి కేసీఆర్ నియోజకవర్గాన్ని ఎంత అభివృద్ధిపరిచాడో వాటిని చూసే ప్రజలు టిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భ్రమరథం పడుతున్నారన్నారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా హుజురాబాద్ నియోజకవర్గం లో టిఆర్ఎస్ గెలుపు తథ్యమని, రాబోయే ఎన్నికల్లో హుజురాబాద్ లో గులాబీ జెండా ఎగరవేయ వేయబోతున్నామన్నారు.. కౌశిక్ రెడ్డి ఒకరిపై శత్రుత్వం పెట్టుకునే వ్యక్తిత్వం కాదని సహాయం కావాలని ఎవరొచ్చినా కాదనకుండా చేసే గొప్ప వ్యక్తి అని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ కు ఓసి జేఏసీ నాయకుల షాక్



కరీంనగర్ బ్యూరో,హుజురాబాద్/నవంబర్05 (అక్షరం న్యూస్): రైతు మిత్ర సమన్వయ సమితి అధ్యక్షులు గూడూరు స్వామి రెడ్డి కందుగుల గ్రామం మాజీ ఎంపిటిసి కంకణాల సరోజన మాజీ సర్పంచి కంకణాల జనార్ధన్ రెడ్డి ఇప్పల నర్సింగాపూర్ కు చెందిన గూడూరు జనార్దన్ రెడ్డి బిఆర్ఎస్ ఎనిమిదో వాడు మహిళ అధ్యక్షురాలు గూడూరు ఉషానందిని ఉపాధ్యక్షురాలు గూడూరు వనజ వీణవంక మండలానికి చెందిన రెడ్డి ఐక్యవేదిక కోశాధికారి జున్నోతుల రాజిరెడ్డి ఉమ్మడి జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు విష్ణుదాస్ గోపాలు రావు సత్యనారాయణ రెడ్డి లతో కలిపి50 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా. ప్రణవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

## మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధ్యక్షతన పట్టణంలో ప్రతి వార్డులో గడపగడపకు ప్రచారం



**కరీంనగర్ జిల్లా బ్యూరో,05 నవంబర్ (అక్షరం న్యూస్):**

కొత్తపల్లి మున్సిపల్ పట్టణంలో పార్టీ ఆదేశాల ప్రకారము ఎన్నికల ప్రచార నిమిత్తమ కొత్తపల్లిలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధ్యక్షతన పట్టణంలో ప్రతి వార్డులో గడపగడపకు మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కోఆప్షన్ మెంబర్లు అందరూ కలిసి ఇంటింటికి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు నాయకులు కార్యకర్తలు మరియు బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు మాట్లాడుతూ మంత్రివర్యులు గంగుల కమలాకర్ అన్న నాలుగవసారి అసెంబ్లీకి వెళ్లడం తథ్యమని ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని, పనిచేసే నాయకుడు గంగుల కమలాకర్ రని మళ్లీ గెలిపించుకుంటామని ప్రజలు అంటున్నారని తెలియజేశారు అని రుద్రరాజు వెల్లడించారు.

# ఎన్నికలొస్తే అబద్దాలు చెప్పడం ఆనవాయితీ..ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలే

- ప్రజల చేతిలో వజ్రాయుధం ఓటు ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి : కేసీఆర్
- ఎమ్మెల్యే గా మళ్ళీ బీఆర్ఎస్ అభ్యర్థి గా వనమా ను ఆశీర్వదించాలని అభ్యర్థించిన కేసీఆర్
- సభ సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వద్దిరాజు ,వనమా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.05/అక్షరం న్యూస్బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణ స్థానిక స్టేడియం గ్రౌండ్ లో జరిగిన ఆశీర్వాద సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల చేతిలో వజ్రాయుధం ఓటు అని ఉద్బోధించారు. మధ్యాహ్నం సుమారు మూడున్నరకు కొత్తగూడెం ప్రగతి మైదానం కు హెలికాప్టర్ ద్వారా చేరుకున్న కేసీఆర్ ను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ,తెలంగాణ రాష్ట్ర నాయకులు పినపాక ఎన్నికల ఇంచార్జ్ కోనేరు చిన్ని ,బీఆర్ఎస్ నాయకులు కోనేరు పూర్ణ చందర్ రావు పూల బొకే అందించి స్వాగతం పలికారు .అనంతరం రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేక వాహనంలో సభాస్థలికి చేరుకున్న కేసీఆర్ అశేష జనవాహిని ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ సమైక్యాంధ్ర రాష్ట్రం ఉంటే భద్రాద్రి జిల్లా గా అవిర్భవించేది కాదని ,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్తగూడెం ను రాముడి నడయాడిన ప్రాంతమని గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ఏర్పాటు చేసి అన్ని రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. కొత్తగూడేనికి ప్రభుత్వ వైద్య కళాశాల వచ్చిందన్నారు. గతంలో ఇక్కడి ప్రజలు వైద్యం కోసం ఖమ్మం ,హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్ళేవారని కానీ ఇప్పుడు ఇలాంటి వైద్యం ఇక్కడే లభిస్తుందని

కేసీఆర్ అన్నారు . పోడు రైతులకు బీఆర్ ఎస్ ప్రభుత్వం అండగా ఉందని ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో సుమారు 13,00 ఎకరాల పోడు భూమికి పట్టాలిచ్చామన్నారు . 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో కాని అభివృద్ధి పనులు.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపిందన్నారు. ఇక్కడి సింగరేణి గనులు కొంగుబంగారమని కాంగ్రెస్ పాలనలో సింగరేణి విపరీతంగా నష్టాల్లో ఉండేదని, రాష్టానికి రావాల్సిన100 శాతం వాటాలో సుమారు 45శాతం వాటా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభత్వాని కి తాకట్టు పెట్టిందని ఎద్దేవాచేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత సింగరేణిని అభివృద్ధి లోకి తీసుకొచ్చామని ,గతంలో సింగరేణి లాభాల వాటా తక్కువగా ఉండదని బీఆర్ ఎస్ వచ్చినకా లాభాల వాటా కూడా పెంచేసామని అన్నారు. కాంగ్రెస్ హయాంలో సింగరేణి అప్పులు తిర్చలేదని..సింగరేణిని కాంగ్రెస్ నాశనం చేసిందఅని మండిపడ్డారు.

కొత్తగూడెం లో నీటి సమస్య తీరిందని , బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన బృహత్తర ప్రాజెక్టు సీతారామ 70 శాతం పూర్తయిందని మళ్లీ వచ్చేది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్వయంగా తానే వచ్చి సీతారామా ప్రాజెక్టును ప్రారంభిస్తానని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం ఒకటికి ఐదు సార్లు కొత్తగూడెం లో పర్యటిస్తానని ఏదైనా ఉంటే కూర్చుని మాట్లాడి పరిష్కరించుకుందామని పార్టీ శ్రేణులను హితబోధ చేశారు. ఎన్నికలొస్తే అబద్దాలు చెప్పడం ఆనవాయితి అని ,ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలని , ప్రజల చేతిలో వజ్రాయుధం ఓటు అని హితవుపలికారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే గా వనమా వెంకటేశ్వరరావు అద్భుతంగా పనిచేస్తున్నారని .ఆయన తన పదవిని తన సొంత పనులకు ఉపయోగించుకోలేదని ,ఎప్పుడు నన్ను కలిసిన కొత్తగూడెం అభివృద్ధి కోసమే మాట్లాడే వారని ,అనుదుకే ఆయనను మళ్ళీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సవ్యంగా నేనే పిలిపించి బి ఫారం ఇవ్వడం జరిగిందని అన్నారు. అందుకే కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే గా వనమా ను అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని , కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే వనమా ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు వేసే ముందు అభ్యర్థి వ్యక్తిత్వాన్ని గుర్తించి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు .

**ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్ కొత్తగూడెం చరిత్రలో లిఖించదగింది ..**

**వనమా ఘన విజయం ఖాయమైంది:ఎంపీ రవిచంద్ర**

ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన, విజయవంతం చేసిన వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ రవిచంద్ర , కొత్తగూడెం ప్రజా ఆశీర్వాద సభ బ్రహ్మాండంగా దిగ్విజయమైందని ,బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావును స్వయంగా చూసి, వారి అద్భుతమైన ప్రసంగాన్ని చెవ్వులారా వినాలనే ఆసక్తితో అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారన్నారు. జనం కాలినడకన గుంపులు గుంపులుగా, ద్విచక్ర వాహనాలు,ఆటోలు, ట్రాక్టర్లు,కార్లలో స్వచ్ఛంధంగా సభాస్థలికి వేలాదిగా చేరుకున్నారని ,కారు గుర్తుకే మన ఓటు"అనే నినాదాలతో కొత్తగూడెం దద్దరిల్లిందని ఒక ప్రకటనలో ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.ఈ సభ కొత్తగూడెం చరిత్రలో లిఖించదగినదని, తాము ఊహించిన దానికంటే కూడా ఎక్కువ సంఖ్యలో తరలివచ్చారని, అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారన్నారు. సభాస్థలితో పాటు చుట్టుపక్కల రోడ్లలన్నీ కూడా జనంతో నిండిపోయాయని, జన ప్రభంజనం కనిపించిందన్నారు.మహనీయులు కేసీఆర్ అనర్గళమైన ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించారని, ఈ సభ ఊహాకందని రీతిలో విజయవంతం కావడంలో తమ పార్టీ అభ్యర్థి వనమా గెలుపు ఖాయమైందని, సుమారు 50,000పై చిలుకు ఓట్ల మెజారిటీ తథ్యమని ఎంపీ వద్దిరాజు ధీమాగా చెప్పారు.ఈ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన, విజయవంతమయ్యేందుకు సహకరించిన గులాబీ శ్రేణులు, సింగరేణి కార్మికులు, ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, న్యాయవాదులు,మహిళలు, యువత, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమం కారులు ,పాత్రికేయులు,అన్ని వర్గాల ప్రజలకు ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ,పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ,జడ్పి వైస్ చైర్మన్ కంచర్ల చద్రశేఖర్రావు ,మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ,డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పినపాక ఇంచార్జ్ కోనెరు చిన్ని , భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు ,స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు ,సర్పంచులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల రణ రంగానికి సిద్ధమైన సిపిఐఎం



**సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా నవ యువకుడు కారం పుల్లయ్య**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 5/ అక్షరం న్యూస్ : సావిత్రిక ఎన్నికల రణ రంగానికి సిపిఐఎం పార్టీ సిద్ధమైంది ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నవ యువకుడు సిపిఐ భద్రాచలం నియోజవర్గ కో కన్వీనర్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్యను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అధికారికంగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో మతోన్మాద బిజెపి పార్టీని నివారించేందుకు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలతో ఎన్నికల ఒప్పందానికి సిద్ధమైనప్పటికీ ఆ పార్టీ లు అవలంబిస్తున్న వైఖరితో పిసుకు చెందిన సిపిఐ ఎం ఈ సార్వత్రిక ఎన్నికలలో ఒంటరిగానే పోటీచేయాలని నిర్చేసుకుంది.పొత్తుల పేరుతో కమ్యూనిస్టు పార్టీలను పలచన చేయాలని చూసిన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పేందుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 17 అసెంబ్లీ స్థానాలలో వామపక్ష పార్టీ లను కలుపుకొని పోటీ చేసేందుకు ఆ పార్టీ నాయకత్వం పక్కా ప్రణాళిక రచించింది.అందులో భాగంగా కమ్యూనిస్టులకి కంచు కోటగా నిలిచిన భద్రాచలం నియోజవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికుడు 38 సంవత్సరాల నవ యువకుడు అనేక ప్రజా పోరాటాలలో భాగస్వామి అయినా సిపిఐఎం దుమ్ముగూడెం మండల కార్యదర్శి కారం పుల్లయ్యను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. 2002 సంవత్సరంలోనే డివైఎఫ్ఐ దుమ్ముగూడెం మండల కార్యదర్శిగా 2004లో ప్రజానాట్యమండలి ప్రజా గాయకుడిగా 2007 నుండి వ్యవసాయ కార్మిక సంఘం బాధ్యత నిర్వహించిన కారం పుల్లయ్య 2010 సంవత్సరంలోనే సిపిఐఎం పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు 2019 వ సంవత్సరం నుండి సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు ఉన్నారు.

పోలవరం ప్రాజెక్టుతో భద్రాచల నియోజకవర్గానికి పెనుముప్పు పొంచి ఉందని సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలకు నాయకత్వం వాయించడంతోపాటు ఐదు గ్రామపంచాయతీలను భద్రాచలం కలపాలని భద్రాచలం అభివృద్ధికి నిధులు కేటాయించాలని జరిగిన పోరాటాలలో కీలక భూమిక వహించిన కారం పుల్లయ్య పోలవరం వ్యతిరేక పోరాటాలలో అనేక రకాల కేసులను ఎదుర్కొన్నారు. వాజేడు నుండి భద్రాచలం వరకు అన్ని గ్రామాలలో పార్టీ కార్యకర్తల బలం ఉన్న సిపిఐం ఎన్నికలలో ఎలాగైనా సత్తా చాటాలని ఆ పార్టీ కార్యకర్తలను సిద్ధం చేసింది. భద్రాచలం నియోజవర్గంలో అత్యధిక ఓట్లు కలిగి ఉన్న సిపిఐఎం ఎన్నికల బరిలో దిగడంతో ఇటు కాంగ్రెస్ అటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల్లో ఆందోళన మొదలైందని స్పష్టమవుతుంది.

కారం పుల్లయ్య బయోడేటా....

పేరు: కారం పుల్లయ్య వయసు :38

చదువు:పదవ తరగతి

తల్లితండ్రులు: మహాలక్ష్మి, ముత్తయ్య

భార్య :చంద్రమ్మ

పిల్లలు: విప్లవ శ్రీ,, శ్రియన్స్

పుట్టిన స్థలం: మారాయి గూడెం, దుమ్ముగూడెం మండలం

వృత్తి: సిపిఐఎం పార్టీ పూర్తి కాలం కార్యకర్త పార్టీలో ప్రస్తుత బాధ్యతలు. దుమ్ముగూడెం పార్టీ మండల కార్యదర్శి, భద్రాచలం నియోజకవర్గం కో కన్వీనర్, ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి.

## కెసిఆర్ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

**తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం**

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 5(అక్షరం న్యూస్):

పేపర్ లీకులతో పాలన చేస్తూ తెలంగాణలో ఇవ్వని ఉద్యోగాలు, ఇచ్చినట్లు చెపుతున్న కెసిఆర్ తప్పుడు లెక్కలను ప్రజలకు వివరించాలని, కెసిఆర్ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. ఆదివారం మండలంలోని ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుని చెప్యాల జ్యోతి సంతాప సభకు హాజరైన ఆయన మాట్లాడుతూ ధరణి ని తీసేస్తే రైతులకు నష్టమని బెదిరిస్తున్న కెసిఆర్ మాటలు నమ్మొద్దని అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో దీర్ఘకాలిక చరిత్ర, అనుభవం కలిగిన మేము దుష్ట పాలనను అంతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మద్దతు పలుకుతున్నామని అన్నారు. రానున్న కాలంలో



ప్రజాస్వామ్య పాలన కొనసాగించాలని, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేయాలని, ఉద్యమకారుల అభివృద్ధి బోర్డు ను నియమించడం లాంటి ముఖ్యమైన విషయాల అమలు తో కాంగ్రెస్ కు మద్దతు పలుకుతున్నామని చెప్పారు. ఉద్యమకారులు, మేధావులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు అందరూ ఏకమై బి ఆర్ ఎస్ దుష్ట పాలన ను అంతం చేయడం కోసం రానున్న 25 రోజులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

## బి.ఆర్.ఎస్ కు మరో షాక్

**జమ్మికుంట ఎంపీపీ దొడ్డే మమత కాంగ్రెస్లో చేరిక**



కరీంనగర్ బ్యూరో, హుజురాబాద్/ నవంబర్05 (అక్షరం న్యూస్): బి ఆర్ ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ఒంటెద్దు పోకడ వల్లే నేను కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు దొడ్డే మమత అన్నారు.. ఆదివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ లో వొడితల ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేరారు50 మంది కార్యకర్తలు పార్టీలోకి చేరారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే భద్రాద్రి అభివృద్ధి

- ప్రజలకు అండగా నిలవడమే భీష్మారావుకు మనం ఇచ్చే నివాళి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్..



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 5/ అక్షరం న్యూస్ : అమరవీరుల త్యాగాల ఫలితంగానే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడమే అమరజీవి కామ్రేడ్ బత్తుల భీష్మారావుకు మనం ఇచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. బత్తుల భీష్మారావు 38వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీలో అభివృద్ధి నిరోధక శక్తులుగా ఉన్న ఆనాటి నక్సలైట్ గూండాలు విఆర్ పురం మండలం జీడిగుప్ప అటవీ ప్రాంతంలో కాపుగాచి దాడి చేసి ప్రాణాలు తీశారని అన్నారు. ఈ దాడిలో బత్తుల భీష్మా రావు అక్కడికక్కడే మృతి చెందారని, కామ్రేడ్ చంద్రరావు నెల రోజులపాటు హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారని గుర్తు చేశారు. ఆ దాడిలో ఆనాటి ఎమ్మెల్యే కుంజా బుజ్జి, మాజీ ఎమ్మెల్యే సున్నం రాజయ్యలకు గాయాలు అయ్యాయని అన్నారు. భద్రాచలం ఏజెన్సీలో మారుమూల గ్రామాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన అనేకమంది సిపిఎం నాయకులు బండారు చంద్రరావు ,బత్తుల భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి, పులి రామయ్య మడివి మూకయ్య మొదలగు నాయకులను నక్సలైట్ గూండాలు హత్య చేశారని అన్నారు. సిపిఎం నాయకులు త్యాగాల ఫలితంగానే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందిందని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవడం మే బత్తుల భీష్మారావు మనమిచ్చే ఘన నివాళి అని ఆయన అన్నారు. అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఎర్రజెండాను ముందుకు తీసుకోవాలని రానున్న ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఇంకా ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, యన్. లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు భూపేంద్ర , కున్జా శ్రీనివాస్, సత్య ,సీనియర్ నాయకులు ఏం వి ఎస్ నారాయణ, నేలపట్ల భాస్కర్ రెడ్డి, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడం వల్ల, విగ్రహాన్ని పునర్ నిర్మించాలి

**బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ వ్యవస్థాహక కమిటీ 1989**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 5/ అక్షరం న్యూస్ :

బాబాసాహెబ్ డాక్టర్. బి.ఆర్ అంబేద్కర్ వ్యవస్థాహక కమిటీ 1989..భద్రాచలం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్యవస్థాపక కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆ కమిటీ అధ్యక్షులు బోళ్ళ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... 1989లో భద్రాచలం అంబేద్కర్ సెంటర్లో మా కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్టించినటువంటి అంబేద్కర్ విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడం వల్ల, విగ్రహని పునర్నిర్మించే ఆలోచనలో భాగంగా స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంలో, ఆయన ఈ విషయంపై సానుకూలంగా స్పందించి విగ్రహానికి అయ్యే పూర్తి ఖర్చులు భరించేందుకు ముందుకు రావడం జరిగింది. దానిలో భాగంగానే పోయిన ఏడాది పీబ్రవరి లోనే విగ్రహానికి ఆంధ్ర రాష్ట్రంలోని, అమలాపురం దగ్గర గల కొత్తపేట గ్రామంలో ప్రముఖ విగ్రహాశిల్పి అయిన వడయార్ దగ్గర కాంస్య విగ్రహం కొరకు ఎమ్మెల్యే ద్వారా మేము అడ్వాన్స్ ఇవ్వటం జరిగింది. కాంస్య విగ్రహం తయారు చేయడానికి 7 నుండి 9 నెలల కాలం పడుతుంది కాబట్టి, విగ్రహ తయారీ కొద్దిగా సమయం పట్టిందని. ఇప్పుడు విగ్రహ తయారీ పూర్తి అవ్వడం జరిగిందని, ఎన్నికల తర్వాత విగ్రహాన్ని పునర్నిర్మానించడం జరుగుతుందని. 07-11-2023 నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం భద్రాచలానికి తీసుకువస్తున్న సందర్భంగా దళిత, గిరిజన, బహుజనులు, అంబేద్కర్ వాదులు అందరూ విగ్రహ ఆహ్వాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరుకుంటున్నాం . ఈ సమావేశంలో..భద్రాచల డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ వ్యవస్థాపక కమిటీ 1989 అధ్యక్షులు బోళ్ళ వెంకటేశ్వర్లు, పి. రాజేశ్వరరావు, ఇ. రాజేశ్వరరావు,జాన్ రాజు, పెద్దిరాజు, సరెళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో కొనసాగుతున్న చేరికలు హవా

- కాంగ్రెస్ పార్టీలో చేరిన బి.ఆర్.ఎస్ విద్యార్థి నాయకుడు గాదం స్వామి తేజ
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్ జిల్లా బ్యూరో,05 నవంబర్ (అక్షరం న్యూస్):

గాదం స్వామి తేజ టిఆర్ఎస్ పార్టీలో 2006 నుండి 2023 వరకు దాదాపు 17 సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడి విద్యార్థి నాయకుడిగా వేలాదిమంది విద్యార్థు లను ఉద్యమంలో తన ప్రసంగాలతో ఉద్యమంలో పాల్గొనే లాగా చేసి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారని కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నోసార్లు అరెస్ట్ అయి బైండోవర్ చేయబడి తెలంగాణ కోసం ముందుండి కొట్లాడినాడు. కానీ తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు మేనిఫెస్టోలో ఏ ఒక్క పథకం పెట్టకపోవడం ఉద్యమకారులను పట్టించు కోకపోవడం చాలా బాధాకరమని అదే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధికారం కోస్తే ఉద్యమకారులకు 250 గజాల భూమి ఇస్తా అని ప్రకటించడం హర్షనీయమని అందుకే కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితుడై టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అవ్వడం జరిగిందని గాదం స్వామి తేజ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం కోసం అహర్నిశలు కష్టపడతానని అని గాదం స్వామి తేజ చెప్పారు, గాదం స్వామితో పాటు బెజ్జంకి మండలానికి చెందిన పలువురు డిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## పూర్తిస్థాయిలో దళిత బంధు అమలు చేయకుంటే మా ఇళ్లల్లోకి రానివ్వం




కరీంనగర్ బ్యూరో, హుజురాబాద్/ నవంబర్05 (అక్షరం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా హుజురాబాద్ లో ప్రవేశపెట్టిన దళిత బంధు రెండు సంవత్సరాలు గడిచిన పూర్తి స్థాయిలో అమలు కాలేదని, పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఎన్నికల ప్రచారానికి వస్తే మా ఇళ్లలోకి అడుగుపెట్టనివ్వమని దళిత బంధు సమన్వయ కమిటీ చైర్మన్ కొత్తూరు రమేష్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి దళితుల అభ్యున్నతి కోసం దళిత బందు పథకం ప్రవేశపెట్టిన ఇప్పటికి హుజురాబాద్ నియోజకవర్గం లో రెండు వేల మందికి పైగా దళిత బంధు మొదటి విడత కూడా రాలేదన్నారు. రెండో విడత కూడా 10,000 మందికి రావాల్సి ఉందన్నారు. అధికారుల దగ్గరికి వెళ్లినప్పటికీ ఎలక్షన్ కోడ్ అమల్లో ఉందని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని, అసలు ఎలక్షన్ కోడ్ కు దళిత బందుకు సంబంధం ఏంటని ఆయన ప్రశ్నించారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కొంతమందికి దళిత బంధు ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఈటెల రాజేందర్, పాడి కౌశిక్ రెడ్డి,ప్రణవ్ బాబులు మొదటగా దళిత బంధు పై పూర్తి క్లారిటీ ఇచ్చిన తర్వాతే ప్రచారం కొనసాగించాలన్నారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వెంటనే దళిత బంధు మొదటి రెండో విడతలు పూర్తిచేశాలా అధికారులను ఆదేశించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో దళిత బంధు సమన్వయ కమిటీ నాయకులు సొల్లు రమేష్, ముప్పు బిక్షపతి,, గడ్డం దయాకర్,మూల రమేష్, గోగుల రాజయ్య, పబ్బు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం తోకల శ్రీనివాస్ రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 05/ అక్షరం న్యూస్

రాజేంద్రనగర్ అభివృద్ధి చెందాలి అంటే అది బీజేపీ తోనే సాధ్యం అన్ని తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి బండ్లగూడ జహాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారున్నారు. 15సంవత్సరాలనుండి ప్రకాష్ గౌడ్ చేసింది. ఏమి లేదు అన్ని మున్సిపాలిటీల నిధుల తోనే అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఒక అవకాశం ఇస్తే రాజేంద్రనగర్ అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. రాజేంద్రనగర్ లో ప్రతి ఒక బీజేపీ కార్యకర్తలకు సమూచిత న్యాయం కలిపిస్తాం అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు గోకుల్ మహేష్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు నిరుదు శేఖర్ ముదిరాజ్, నరేష్ యాదవ్, చేవెళ్ల నవీన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సాయినాథ్ రెడ్డి, శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరన్న..

### భద్రాచలం కాలేజీ గ్రౌండ్ వాకర్స్,యువత తో,ఆఫీస్ క్లబ్ మెంబర్స్ తో మమేకమై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం...



భద్రాద్రి కొత్తవుడెం /భద్రాచలం /నవంబర్ 5 /అక్షరం న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ఈరోజు ఉదయం 6:00 గంటలకే భద్రాచల కాలేజీ గ్రౌండ్ వెళ్లి అక్కడ వాకింగ్ చేస్తున్నటువంటి సీనియర్ సిటిజన్స్ తో,ఉద్యోగస్తులు వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు మరియు యువత తో కలిసి క్రికెట్ మరియు వాలీబాల్ క్రీడను ఆడి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భద్రాచల ఎన్నికల బరిలో ఉన్న తనని బలపరిచి విజయం చేకూర్చాలని ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా వీరయ్య మాట్లాడుతూ.భద్రాచలం అభివృద్ధికి నోచుకో పోవటానికి కారణమైన బి.ఆర్.ఎస్ పార్టీకి భద్రాచల ప్రజలను ఓట్లు అడిగే అర్హత లేదని. పోయిన ఎన్నికల్లో నిరుద్యోగ భృతి 3016/- ఇస్తానని హామీ ఇచ్చి, ఈరోజు వరకు ఇవ్వకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని, ఇంటికో ఉద్యోగం అని గద్దెనెక్కి 10 ఏళ్లలో యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కూడా ఈ బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచన చేయలేకపోయిందని.

క్రీడాకారులను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ కిట్లను ప్రతి సంవత్సరం ఇవ్వవలసి ఉండగా, కేవలం ఎన్నికల కోడ్ కి పది రోజులు ముందు క్రీడాకారులకు హడావుడిగా ఇచ్చారని. మాటికో సున్నా పెంచుకుంటూ 100 కోట్లు 1000 కోట్లు అంటూ భద్రాచల ప్రాంత అభివృద్ధిని శూన్యం చేశారని. అసెంబ్లీ సాక్షిగా నేను ఆంధ్రాలో కలిసిన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపి ఈ భద్రాచల ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని అడిగితే,ఉన్న పంచాయతీని మూడుముక్కలు చేయడానికి హుటాహుటిన జీవోలు తీసుకువచ్చారని. మూడు పంచాయతీల విషయంలో ఇక్కడ ప్రాంత ప్రజల నిర్ణయం కానీ శాసనసభ్యుడిగా ఉన్న నా నిర్ణయం కానీ బిఆర్ఎస్ ప్రభుత్వానికి అవసరం లేకుండా పోయాయని. భద్రాచల ప్రాంతంపై బీఆర్ఎస్ పార్టీ పెత్తనం చేస్తుంది కానీ, అభివృద్ధి మాత్రం చేయదని. ఇప్పుడు కొత్త నాటకంగా బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే, అభివృద్ధి చేస్తానని చెబుతూ ఓట్లు అడగటం వారి స్వార్థపూరిత రాజకీయాలకు నిదర్శనమని. 100 కోట్లు, 1000 కోట్లు అంటూ మాటలతో కాలం గడిపిన కేసీఆర్ని ఆ హామీల విషయమై ఏ రోజు ప్రశ్నించని ఈ బిఆర్ఎస్ అభ్యర్థి, రేపొద్దున్న భద్రాచలాన్ని అభివృద్ధి చేసే విషయంలో కెసిఆర్ ని ప్రశ్నిస్తాడా అని ఆయన మాట్లాడారు. బి.ఆర్.ఎస్ పార్టీకి కేవలం భద్రాచల ప్రజల ఓట్లు కావాలి కానీ, భద్రాచల ప్రజల సమస్యలు పట్టవని.

భద్రాచల ప్రాంతం, రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో మజారిటీ సీట్లలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఉన్న నన్ను కూడా హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామినీ చేసి భద్రాచల ప్రాంత అభివృద్ధిని కాంక్షించాలని ప్రజలను కోరారు.

ఈ ఎన్నికల ప్రచారంలో.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ చింతిరేల రవి కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గా అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్, రాసమల్ల రాము,రాగం సుధాకర్, సూరంపూడి రాంప్రసాద్,సిద్ది గణేష్, శ్యామ్ కొల్లపూడి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఎక్కడ చూసిన సమస్యలే, రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా ఏకైక లక్ష్యం..ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ జిల్లా /వరంగల్ తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :వరంగల్ మున్సిపాలిటీ పరిదిలోని25వ డివిజన్ లోని త్రిశక్తి పీఠం , వెంకటేశ్వర గార్డెన్స్, వేణురావు కాలనీ, మట్టేవాడ జంక్షన్,బోందలగడ్డ, ఎల్లం బజార్, జె. పి.ఎన్ రోడ్, పోచ్చమైదాన్ ప్రాంతాల్లో ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఇంటింటికీ తిరుగుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కర పత్రాలను పంపిణి చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు నియోజకవర్గానికి చేసిన అన్యాయాన్ని, వాళ్ళవైఫల్యాలను ఎత్తిచూపాడు . స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నాడు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, వాళ్ళ పదవుల కోసమే వారి పోరాటమని అన్నాడు . ఇంత మంది ఎమ్మెల్యేలు మారినకానీ నగరం ఏ విషయంలో కూడా అభివృద్ధికి నోచుకోకపోగా కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయన్నాడు. చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతుంటే, పేద ప్రజలకు జీవనోపాధి కరువయ్యింది, పరిశ్రమలను తేవటంలో విఫలం అయ్యారని దీంతో ఉపాధి లేక జనం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నాడు . నిత్యావసర ధరలు రెండింయ్యాయని, బస్ చర్జీలు విపరీంగా పెంచేశారని దీంతో సామాన్యుడు జీవించాలంటేనే ఆ ధరలు తలకు మించిన భారంగా మారిందన్నాడు. నగర సమస్యలపై పూర్తి అవగాహన తనకుందని, ఎక్కడ ఏ సమస్యలు ఉన్నాయో తనకు తెలుసునని ఈ సమస్యలకు ఇంత వరకూ ఎవరూ కూడా పరిష్కారం చూపలేకపోయారని ఆరోపించాడు. ఈ సారి ఎన్నికల్లో అవినీతి రహిత పాలనను కోరుకునే వారందరూ బిజెపి ఓటు వేసి తనను గెలిపంచాలని కోరాడు . తనను ఎన్నికల్లో గెలిపిస్తే తన దష్టంతా సమస్యల పరిష్కారం పైనే ఉంటుందని, తనకు ఏ హంగూ ఆర్భాటాలు అవసరం లేదని పేర్కొన్నాడు . ప్రజల సమస్యలను తీర్చి, నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించటమే తన లక్ష్యమని చెప్పాడు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మూడోసారి తెలంగాణ ముఖ్యమంత్రి కూడా కేసీఆర్ - ఎమ్మెల్యే చల్లా..



హన్మకొండ జిల్లా /ఆత్మకూరు మండలం /అక్షరం న్యూస్ :పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం లోని హౌస్ బుజుర్గ్, కటాక్షపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా నిలిచిందని,ఏ సర్వే చేసిన మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ నిలుస్తున్నారని,మీ ఆశీర్వాదంతో నియోజకవర్గంను అభివృద్ధి చేస్తాను అన్నాడు. ఆ నాడు రూ.200 పెన్షన్ ఇవ్వని కాంగ్రెస్ పార్టీ,రైతులను కరెంట్ కష్టాల పాలుచేసారని,కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇవ్వని గ్యారెంటీ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఎలా ఇస్తారో చెప్పాలని అన్నారు..కాంగ్రెస్ పార్టీ రాబంధుల పార్టీ బి.ఆర్.యస్.పార్టీ పేదప్రజల పార్టీ అని అన్నాడు.2014 ఎన్నికల సమయంలో నరేంద్రమోదీ పెద్ద పెద్ద మాటలు చెప్పిండని,సిలిండర్ ధర కొండెక్కిదని అడబిడ్డలకు కట్టెల పొయ్యే దిక్కవుతున్నదని అన్నాడు. మోదీ పుణ్యమా అని ఆనాడు రూ.400 ఉన్న సిలిండర్ పదేండ్ల కాలంలో రూ.1000 కి చేరింది.గ్యాస్ బండ పేదలపాలిట గుదిబండగా మారిందని ఏదేవచేశాడు. డిసెంబర్ 3వ తేదీన మూడోసారి అధికారంలోకి రాగానే మోదీ పెంచిన భారాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారని తెలిపాడు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు , కార్యకర్తలు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు..

## ప్రకాష్ అన్నను బారి మెజారిటీతో గెలిపించుకుంటాం

**మణికొండ మున్సిపాలిటీ లో ఐదవ రోజు ప్రచారం జోర్**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 05/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో ముందంజలో ఉందని మణికొండ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు అన్నారు. మణికొండ మున్సిపాలిటీ లో ఐదవ రోజు ప్రచారం లో ప్రజలు నుంచి విశేషా స్పందన లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని, ఫెయిర్ ఫీల్డ్ కాలనీ పైనీర్ ఈస్టేట్, ఈ.వి.వి కాలనీ, వెంకటేశ్వర్ల కాలనీ, వైస్రార్ కాలనీ, నెక్నపూర్ బాపు హిల్స్ ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రవేశ పెట్టనన్ని కొత్త కొత్త పథకాలు ప్రజల కోసం ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని చెప్పారు. తెలంగాణ వ్యతిరేకులు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్ వెంటనే ఉన్నారన్న విషయం మరువరాదన్నారు. ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ ను భారీ మెజారిటీ తో గెలించాలని కోరడం జరిగిందనారు. ఈ కార్యక్రమంలో

## ఆత్మీయ సమావేశానికి తరలి వెళ్లిన వెల్ది వికలాంగులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) నవంబర్ 5:

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్ లో నిర్వహించిన వికలాంగుల ఆత్మీయ సమ్మేళనానికి మండలంలోనివెల్ది గ్రామం నుండి వికలాంగులు, బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. వికలాంగులు వెంగలి నాగేష్, కావటి దానయ్య, ఆరెల్ల బిక్షపతి, దున్నపోతుల రాజు, కాసర్ల మల్లయ్య, బోయిని హమ్మయ్య, వెంగలి వెంకన్న, కొనుకటి సోమయ్య, యార సంజీవ రెడ్డి, సంకె ఉప్పలయ్య, పెద్దగోని యాకమ్మ, పెండ్లి శేషమ్మ, బండారి యాదమ్మ, పెండ్లి అండాలు, పెండ్లి లక్ష్మీ, పెద్దగోని ఎల్లమ్మ, ఆళ్ల ప్రమీళ, ఆరెల్ల రాధమ్మ, సింగిరెడ్డి కళావతి, పెండ్లి నర్సయ్య తదితరులు వెళ్లారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పెద్దగోని యాదగిరిగౌడ్, వార్డు సభ్యులు పెద్దగోని రాజుగౌడ్, చెంచు మల్లారెడ్డి, గుర్రాల లక్ష్మణ, జీడికంటి నాగరాజు, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీఫామ్ అందుకున్న ఇందిరా



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరంన్యూస్ ) నవంబర్ 5:

హైదరాబాద్ గాంధీభవన్ లో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి రాహుల్ చౌదరి చేతుల మీదుగా స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర కు ఆదివారంబీఫాంను అందచేసారు ఈ సందర్భంగా ఇందిరా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలతో గెలిచి, స్టేషన్ ఘన్పూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు

## పొదెం వీరయ్య కు బ్రహ్మరథం పట్టిన ప్రజానీకం



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 5ు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలానికి విచ్చేసిన పొదెం వీరయ్యకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మ రథాన్ని పట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ముమ్మరంగా జోరుగా ప్రజల ఆదరాభిమానాల మధ్య ప్రచారాన్ని కొనసాగించారు. గిరిజన గ్రామం బూరుగుపాడు లో వలస ఆదివాసి గ్రామాల ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా గిరిజనులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కుల ధ్రువీకరణ పత్రాలు పోడు భూములకు పట్టాలు ఆదివాసి గ్రామాలను రెవిన్యూ గ్రామాలుగా మార్చడం వంటి ప్రధాన సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. నవంబరు 30న జరిగే ఎన్నికలలో మీ పవిత్రమైన అమూల్యమైన ఓటును హస్తం గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఇర్పా శాంత నల్లపు దుర్గాప్రసాద్ చీమలమర్రి మురళి ఎంపిటిసి మడకం పద్మజ బండారు రామకృష్ణ సోడి చలపతి తాటి రామకృష్ణ మరియు మండల నాయకులు యువకులు పార్టీ కార్యకర్తలు ఆదివాసీ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లో చేరిన కుల సంఘాల నాయకులు



ఓదెల/పెద్దపల్లినవంబర్ 05

(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు గౌడ సంఘం అధ్యక్షులు ఆరెల్లి సమ్మయ్య గౌడ్ శనివారం పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి నివాసంలో పార్టీలో చేరారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం ముందుందని అదేవిధంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో కొన్ని కోట్ల విలువ చేసే అభివృద్ధి పనులు చేశామని ఆ అభివృద్ధి పనులే మళ్లీ గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు గ్రామాలలో అనేకమంది ఇతర పార్టీల నుంచి అభివృద్ధి పనులు చూసి వాటిలో చేరుతున్నారని వారికి తప్పకుండా పార్టీ అన్ని విధాల సహాయ సహకారాలు అందించి ప్రత్యేక గుర్తింపు అందిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో నస్పూరి రామస్వామి దేవేందర్ రావు శ్యామ్ రావు పార్టీ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## నాటి ఉద్యమకారులకు గుర్తింపు కరువు...

**తుంపిల్ల వెంకన్న...**



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 5/అక్షరం న్యూస్:-నాటి ఉద్యమకారులకు బిఆర్ఎస్ పాలనలో సరైన గుర్తింపు లేదని ఉద్యమకారుడు తుంపిల్ల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం నాడు విలేజ్ కేసముద్రం గ్రామానికి చెందిన ఉద్యమకారులు టేకు చెట్లలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తుంపిల్ల వెంకన్న మాట్లాడుతూ.. 2001 నుంచి ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నామని తెలిపారు.టిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు పార్టీ కోసమే పని చేశామని తెలిపారు.కానీ ఎమ్మెల్యే,మండల నాయకులు పార్టీలో సరైన గుర్తింపును ఇవ్వడం లేదన్నారు.ఎన్నికలు వచ్చినప్పుడే ఉద్యమకారులు గుర్తొస్తారని,ఎన్నికలు ముగిసాక తమను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో తమను భాగస్వామ్యం చేయకుండా,మండల నాయకులు తమకు ఇష్టం వచ్చినవారినే ఎంపిక చేశారని పేర్కొన్నారు.అర్హులను పక్కనపెట్టి అనర్హులకు ఇవ్వడంతో నేడు తమను నమ్ముకున్న ప్రజలను ఏం ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతామని ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల నాయకులు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ ఉద్యమకారులను పట్టించుకోవడం లేదన్నారు.టిఆర్ఎస్ పార్టీ ఏర్పడిన నాటి నుంచి నేటివరకు పార్టీ కోసమే పని చేశామని,ఇప్పుడున్న మండల నాయకులు అప్పుడు ఎవరు లేరని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే వారి మాటలను నమ్ముతూ ఉద్యమకారులను పక్కన పెడుతున్నారని అన్నారు.విలేజ్ కేసముద్రంలో దళితులకు మూడెకరాల భూమి రావడం కోసం అహర్నిశలు కృషి చేశామని పేర్కొన్నారు.ఇలానే తమకు గుర్తింపు ఇవ్వకపోతే త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంపాటి మహేందర్,రామడుగు శ్రీను, శ్రీనివాస్ రెడ్డి,కొల్లు శ్రీను,రవిశంకర్,సుధాకర్,నవీన్ తదితరులు పాల్గొన్నారు...

## బి.ఆర్.ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు

**కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినా కడియం శ్రీహరి**



జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ నవంబర్ )5 :

రఘునాథపల్లి మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన యువకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా పలు పార్టీలనుండి బి.ఆర్.ఎస పార్టీలోకి గ్రామ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బి.అర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, యం.ఎల్.సి కడియం శ్రీహరి సమక్షంలో 40 బి.ఆర్.ఎస్ పార్టీలో చేరగా, వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తన గెలుపు కోసం పార్టీలో చేరడం అభినందనీయమన్నారు, ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని కోరారు

## బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు.



వరంగల్ జిల్లా/సంగెం/నవంబర్ 05/అక్షరంన్యూస్

వరంగల్ జిల్లా సంగెం మండలం కృష్ణానగర్ గ్రామానికి చెందిన కాగ్రెస్ పార్టీ నాయకులు వార్డు మెంబర్ మేకల చంద్రమౌళి,బూత్ కమిటీ అధ్యక్షులు నీలం ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి,తాజా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్,అధ్యక్షులు ముడుసు శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ మేకల ఓదెలు,మాజీ ఉప సర్పంచ్ మున్నంగి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 05 (అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు మాటూరు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు తోట రాజశేఖర్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు సింగర వేణి ఓదెలు వార్డు సభ్యులు జంగా శ్రీనివాస్ జంగా నరసింహారెడ్డి పెద్దపల్లి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా విజయ రమణారావు మాట్లాడుతూ ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపు ఖాయం

- మెదక్ ఎంపిని భారీ మెజార్టీ తో గెలిపించాలనీ అభ్యర్థన
- పెద్ద గుండవెల్లిలో బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం
- ఓటర్ల నుంచి అనూహ్య స్పందనలు



దుబ్బాక/సిద్దిపేట్,నవంబర్05, (అక్షరం న్యూస్)

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై మెదక్ ఎంపీ , బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ గెలుపు ఖాయమని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్ రెడ్డి, దుబ్బాక ఎంపీపీ కొత్త పుష్పాలత కిషన్ రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, పెద్ద గుండవెల్లి గ్రామ సర్పంచ్ సద్ది రాజిరెడ్డి, తిమ్మాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు రామవరం మాధవి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్ద గుండవెల్లి గ్రామంలో ఆదివారం

మెదక్ ఎంపీ , బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా బీఅర్ఎస్ శ్రేణులు ఇంటింటా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓటర్ల నుంచి అనూహ్య స్పందన లభించిందని దుబ్బాక మండల ఎన్నికల పరిశీలకులు ఎల్లు రవీందర్ రెడ్డి అన్నారు.దుబ్బాక గడ్డపై తిరిగి బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతక ముందు బీఆర్ఎస్ మేనిఫెస్టో ను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ఓటేస్తే కరెంట్, బీజేపీకి ఓటేస్తే మోటర్లకు మీటర్లు పెట్టే రోజులు వస్తాయని ఓటర్లు ఈ విషయం గమనించి మీ అమూల్యమైన ఓటును కారు గుర్తు ఓటేసి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి,మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లు గారి ప్రేమ్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ చిన్ని సంజీవ్ రెడ్డి , పార్టీ నాయకులు రవి, మల్లారెడ్డి, పంజా సత్యం, భాస్కర్, వేణు, బుచ్చి రెడ్డి, యాదగిరి, నక్కల రాఘవ రెడ్డి మూర్తి కర్ణాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 05



(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కనగర్తి దాసరి హనుమయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించారు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు విజయ్ కళ్యాణి బాలరాజు మని చరణ్ తేజ కావ్య అదేవిధంగా గోవాలో జరగబోయే జాతీయ స్థాయి క్రీడలకు సాధించిన ఐదుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్ విద్యార్థులను ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య సర్పంచ్ కోట దామోదర్ రెడ్డి పిఈటి విష్ణు హెచ్ఎం ఎర్ర రమేష్ అభినందనలు తెలియజేశారు

## దుర్మార్గపు పాలనను అంతం చేయాలి....

- కాంగ్రెస్ తోనే ప్రజా సంక్షేమం...
- ఇంటింటి ప్రచారంలో డాక్టర్ మురళి నాయక్...



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 5/అక్షరం న్యూస్:–తెలంగాణ రాష్ట్రంలో కొనసాగిన బిఆర్ఎస్ దుర్మార్గపు పాలనను ప్రజలు అంతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ అన్నారు. ఆదివారం నాడు ఇనుగుర్తి మండలంలోని లాలు తండా,చిన్న తండా,అయ్యగారిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ ఆరు గ్యారంటీలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నీళ్లు,నిధులు నియామకాల కోసం అమరుల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం దగా చేస్తూ ఆర్థిక భారాన్ని ప్రజలపై మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ సబండ వర్గాల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని,తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్తోనే ప్రజా సంక్షేమం నెరవేరుతుందన్నారు.బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని,అమరులు కలలు కన్న తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కనబడుతుందన్నారు.ప్రజలందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.బిఆర్ఎస్ కు ఓటు వేస్తే దొరల పాలనలలో మరో శ్రీలంకగా తెలంగాణ ఆవిర్భవిస్తుందని తెలిపారు.నిరుద్యోగులను,ప్రజలను ఇబ్బంది పెట్టిన టిఆర్ఎస్కు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో అందరూ బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసి పని చేద్దాం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



జనగామ /పాలకుర్తి /నవంబర్ 05/ అక్షరం న్యూస్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలసి పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు .అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని ఆమె తెలిపారు . కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని గ్రామాలలోని ప్రతి ఇంటికి చెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో దయాకర్ రావు ఓడించేందుకు ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు .దయాకర్ రావు చెప్పే మాయ మాటలు ఎవరు నమ్మవద్దని భయపడవద్దని అందరికీ అండగా ఉంటానని చెప్పారు .కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు అందు బాటులో ఉండి కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 26 సంవత్సరాల క్రితం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకుంటున్నాడని 26 ఏళ్ల యశస్విని రెడ్డి చేతిలో ఓటమి తప్పదని ఆమె అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్ నిరంజన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ హమ్యా నాయక్ మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి సురేష్ కృష్ణమూర్తి నాయకులు వెంగళరావు జలగం కుమార్ రవీందర్రావు గంగు కృష్ణమూర్తి మల్లారెడ్డి ప్రభాకర్ భాస్కర్ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ ఎల్లయ్య నాగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ డైరెక్టర్‌గా నాకు మొట్టమొదట సహకరించింది, నా ఆకారం గ్రామ ప్రజలు..

- తాగుబోతు రాష్ట్రంగా మార్చిన కెసిఆర్.
- దళిత బంధు, బీసీ బంధు పేరుతో దళితులను మోసం...
- రైతులకు గురించి మాట్లాడిన ఏకైక వ్యక్తి ని నేనే
- చింతమడక గ్రామ ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారా



దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 05(అక్షరం న్యూస్)

కాంట్రాక్టర్ కమీషన్ల కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్ రావ్ మండిపడ్డారు. ఆదివారం దుబ్బాక మండలం లచ్చపేట, ఆకారం, రఘోత్తం పల్లి గ్రామాల్లో ఎన్నికల్లో భాగంగా

ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రఘునందన్ రావు మాట్లాడుతూ పిఎసిఎస్ డైరెక్టర్ గా నాకు మొట్టమొదట సహకరించింది ఆకారం గ్రామ ప్రజలు,ఆకారంలో వంద మందికి పట్టాలు ఇచ్చారు కానీ భూమి ఎక్కడుందో తెల్వది.. రఘునందనే అసెంబ్లీలో ప్రశ్నించారు.గతంలో నాలుగు, ఐదు సార్లు గెలిచినవారు ఆకారం కు ఒక్క రోడ్డు వేయించలే ,రెండున్నర సంవత్సరాల్లో నేను కొత్త రోడ్డు వేయించిన,గుత్పకట్టె పట్టుకొని పైసలు తెచ్చి అభివృద్ధి చేయించిన,ముల్లుకట్టె పట్టి పొడిస్తే ఆకారం కు రోడ్డు అయింది.కత్తులతో మేము పొడిచామని మందిమీద బురద చల్లడం బీఆర్ఎస్ కు అలవాటు తప్పు జరిగిన చోట గల్లా పట్టి కొట్లాడే తత్వం రఘునందన్ రావు ది,సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తూ, రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కావలసింది సంక్షేమ పథకాలు కాదని, విద్య, ఉపాధి, వైద్యం అవసరం అని అన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు బిఆర్ఎస్ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసమే ప్రవేశపెడుతున్నారని, బి ఆర్ ఎస్ నాయకుల కుటుంబాలకు తప్ప నిరుపేదలకు న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని పట్టలిచ్చారు కానీ భూమి ఎక్కడ ఉన్నదో ఇప్పటివరకు చూపించలేదని దుయ్యబట్టారు. అసెంబ్లీ లోరైతులకు గురించి మాట్లాడిన ఏకైక వ్యక్తి ని నేనే నని అన్నారు. దుబ్బాక నియోజకవ్గంలోని యువత గురించి ఆలోచన చేశాను కాబట్టి ఉచిత కోచింగ్ సెంటర్లను, ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ లకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. దుబ్బాక లో మొదలుపెట్టిన తర్వాత రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ప్రారంభించారని అన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గెలిచి పది సంవత్సరాలు గడుచినా ఏ రోజైనా దుబ్బాక మండల పరిధిలోని గ్రామాలను పట్టించుకున్నరా అని అన్నారు. రెండు వేల పెన్షన్ ఇచ్చి 200 రూపాయల క్వార్టర్ చేసి రాష్ట్రాన్ని తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. దుబ్బాక లోనేను గెలిచిన తరువాతే రోడ్ లు అభివృద్ధి జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో కరెంట్ బిల్లు చార్జీలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఒకప్పుడు ఇంట్లో కరెంట్ బిల్లు 100 నుండి 200 వస్తె ఇప్పుడు 500 వందల నుండి వెయ్యి రూపాయల వరకు వస్తుందని అన్నారు. మైనార్టీ మహిళలకు ట్రిపుల్ తలాక్ నుంచి విముక్తి కలిగించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కుతుందని అన్నారు. దళిత బంధు పేరుతో దళితులను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేవలం చింతమడక గ్రామ ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారా అని, రాష్ట్రంలో మిగతా దళితులు కనబడడం లేదు అని దుయ్యబట్టారు. దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన వారిని బలవంతంగా పార్టీలో చేర్చుకుంటూ న్నారని అన్నారు. అంటే మున్సిపల్ ఎన్నికలలో కారు అదుపుతప్పిందని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. అలాగే దుబ్బాక నియోజకవర్గం లో మిగతా పార్టీలకు ఓట్లు వేస్తే ప్రజలకు సంక్షేమ పథకాలు రావని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బొమ్మెర్ల సంపత్, కాముని కళ్యాణ్, ఆకారం, రఘోత్తంపల్లి, గోసాన్ పల్లి అధ్యక్షులు కంపె భూమయ్య,బోయ చంద్రమౌళి, కోయ్యాడ శ్రావణ్ గౌడ్, పూజ బాల రాజ్, సర్పంచ్ దేవిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేశ్ గౌడ్, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి, సుంకోజి ప్రవీణ్ కుమార్, రవీందర్, బాలకిషన్, గొడుగు శివ, హరీష్, మహేష్, రాము,

తదితరులు పాల్గొన్నారు.

## భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిన 500 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు

### ఏఐసిసి కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్05/అక్షరం న్యూస్:–మండల పరిధిలో

అయిజ,వడ్డేపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిన 500 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు. అయిజ,వడ్డేపల్లి మండలాల్లోని కేశవరం ,కొత్తపల్లి, తూముకుంట,మేడికొండ ,ననసూరు పెద్దదనివాడ, చిన్న తాంద్రపాడు, వేణు సోంపురం గ్రామాల నుండి కేశవరం ప్రభాకర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం అయిజ మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసిసి కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకొని కాంగ్రెస్ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. అలంపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ టికెట్ కేటాయించడంలో చోటు చేసుకున్న పరిణామాలకు భయభ్రాంతులకు గురైన టిఆర్ఎస్ కార్యకర్తలు. తెలంగాణ ఇచ్చిన, బడుగు బలహీన వర్గాల తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఈరోజు ఐజా పట్టణ కేంద్రంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దాదాపు 500 మంది కార్యకర్తలు ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువాను కప్పుకొని పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ గడిచిన తిమ్మిదిన్నర సంవత్సరాలలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదని,అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియంతత్వ పాలనతో,కుటుంబ ఆధిపత్యంతో,ఏకపక్ష నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి ప్రజల అభివృద్ధిని పాతాళంలోకి తొక్కారని టిఆర్ఎస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లో చేరిన కార్యకర్తలకు అభయామిస్తూ కాంగ్రెస్లో చేరిన ప్రతి కార్యకర్త నా కుటుంబ సభ్యుడిని ఏ క్షణంలో ఆపద వచ్చిన మా శక్తి వంచన మీకోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈరోజు అలంపూర్ నియోజకవర్గంలో ఉంటున్న టిఆర్ఎస్ నాయకులు పదవుల కోసం పార్టీలు మారుతూ సొంత లాభాలను ఆశించి ప్రజలను మోసం చేస్తున్నారని నియోజకవర్గం టిఆర్ఎస్ నాయకులపై విమర్శలు గుప్పించారు.

ఈ కార్యక్రమంలో అయిజ షేక్షవాలి,నియోజకవర్గ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం కి హుస్నాబాద్ సెంటిమెంట్ అయితే అక్కడ సిద్దిపేట లో అభివృద్ధి ఎందుకు..

- అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఓగులాపూర్ భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తాం
- 300 కోట్లు ఇచ్చిన అమ్ముడు పోలే మీ బిడ్డ
- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 05 అక్షరం న్యూస్

ెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కి హుస్నాబాద్ సెంటిమెంట్ అయితే, హుస్నాబాద్ లో అభివృద్ధి శూన్యం అని, అక్కడ సిద్దిపేటలో అభివృద్ధి ఎందుకని సీఎం కేసీఆర్ ని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. ఆదివారం చిగురుమామిడి మండలం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓగులాపూర్, గునుకుల పల్లె, ముది మాణిక్యం, రామంచ, చిన్న ముల్కనూర్ గ్రామాలలో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఓగులాపూర్ గ్రామ భూ నిర్వాసితులకు,బిఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని,కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి, హుస్నాబాద్ నుండి మీరు ఆశీర్వదించి శాసనసభకు పంపిన 100 రోజుల్లోనే భూ నిర్వాసితుల సమస్యలను, అధికారులతో వచ్చి హనుమాన్ గుడి చౌరస్తాలో కూర్చొని



పరిష్కరించిన తర్వాతే ఆ గ్రామం నుండి వెళ్తానని, గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.తెలంగాణలో కేసీఆర్ కుటుంబం తప్ప ఎవరు బాగుపడలేదని అన్నారు.దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ లాంటి పథకాల ఆశ చూపి ప్రజల్ని మోసం చేశారన్నారు. గతంలో పల్లెలను అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ యే నని, ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సోనియమ్మ విజయ భేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు.స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. వర్షం పడితే గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయని, హై లెవల్ బ్రిడ్జి లను నిర్మించి రాక పోకలకు అంతరాయం తొలగిస్తామన్నారు. ఇసుక దోపిడి నీ అరికట్టి భూమి లో ఉండే నీటి నిల్వలను కాపాడుదాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం పార్లమెంట్లో తన గొంతును వినిపించిన వ్యక్తిని, తనపై ఎన్నో దాడులు చేసిన, ఆంధ్ర పాలకులు 300 కోట్ల రూపాయలు ఆశ చూపిన అమ్ముడు పోనీ వ్యక్తి మీ బిడ్డ పోన్నం ప్రభాకర్ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శిలు చిట్టుమల రవీందర్, డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, హుస్నాబాద్ ప్రెసిడెంట్ వర్గంటి భారతీదేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609